teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 155 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 28 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం

### కోర్టులో హాజరవ్వాలని నోటీసులు జారీ



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులో పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని ప్రశ్నించింది. దీనిపై వ్యక్తిగతంగా లేదా వర్చువల్‌గా కోర్టుకు సమాధానం చెప్పాలని

మిగతా 2 లో

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుభవార్త

### పర్యాటక, చారిత్రక ప్రాంతాల సందర్శన ఉచితం



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను, చారిత్రక కట్టడాలను ఉచితంగా సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం 'తెలంగాణ దర్శిని, అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఇది దోహద పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాగా, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల పునరుద్ధనకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే సంబంధిత అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం

మిగతా 2 లో



## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా మంత్రి సీతక్క

.. వివరాలు 2లో



## గ్రూప్-1పై హైకోర్టులో విచారణ

ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించిన పిటిషనర్

.. వివరాలు 2లో




## కాకతీయ యూనివర్సిటీ భూమిలో అక్రమ నిర్మాణాలు..!

సర్వేలో నిర్ధారణ కావడంతో పలువురికి రిజిస్ట్రార్ మెమోలు

229 సర్వే నెం.లో ఏఆర్ అశోక్‌బాబు ఇల్లు ఉన్నట్లు నిర్ధారణ

3రోజుల్లో వివరణ ఇవ్వాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి మెమో జారీ






కాకతీయ యూనివర్సిటీకి చెందిన భూమిలో ఇళ్లు నిర్మించుకున్నారని ఇటీవల సర్వేలో నిర్ధారణ కావడంతో రిజిస్ట్రార్ పలువురికి మెమోలు జారీ చేశారు. కేయూ పరిధి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న అశోక్‌బాబుకు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శుక్రవారం మెమో జారీ చేశారు.



హన్మకొండ కేయూ, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వర్సిటీలో అశోక్‌బాబు అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా విధులను నిర్వర్తిస్తూ 2020 సెప్టెంబర్‌లో యూనివర్సిటీ భూముల కమిటీ కన్వీనర్‌గా కొన్నాళ్లు

మిగతా 2 లో



## జిల్లా కేంద్రాల్లో క్యాన్సర్ రీజినల్ సెంటర్ల ఏర్పాటు

మొదటి దశలో కొత్తగూడెం, ఆదిలాబాద్, పాలమూరు, సంగారెడ్డి, కరీంనగర్‌లలో


ఒక్కో కేంద్రం 50 కోట్లతో ఆధునిక వసతులతో నిర్మాణాలు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులు ఏటేటా పెరుగుతుండడంతో క్యాన్సర్ వైద్య సేవలను జిల్లాలకు కూడా విస్తరింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటిదాకా ప్రభుత్వ ఆధ్వర్యంలో క్యాన్సర్ చికిత్స కేవలం హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండగా ఇకపై జిల్లా కేంద్రాల్లో క్యాన్సర్ రీజినల్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది. మొదటి

మిగతా 2 లో

## అక్టోబర్ 2 నుండి బతుకమ్మ ప్రారంభం

### ఆశ్వయుజ శుద్ధ అష్టమి వరకు తొమ్మిది రోజులు పండుగ



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బతుకమ్మ పండుగ సందడి మరికొద్ది రోజుల్లోనే మొదలుకానుంది. ప్రతి ఏడాది భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వయుజ శుద్ధ అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. అయితే బతుకమ్మ పండుగలో ప్రత్యేకత ఏమిటంటే మాములుగా దేవుడిని పూలను పూజిస్తుంటారు. కానీ ఇక్కడ పూలనే పూజిస్తారు. ప్రజలు తమ ఇళ్లలో పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి చుట్టూ తిరుగుతూ చప్పట్లు

మిగతా 2 లో



## మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### సరస్ ఫెయిర్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క


హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో శుక్రవారం సరస్ ఫెయిర్ ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కోటిమంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం

మిగతా 2 లో

## హైదరాబాద్ నుండి అయోధ్యకు విమాన సేవలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నుంచి అయోధ్య, కాన్పూర్, ప్రయాగరాజ్ ప్రాంతాలకు విమాన సర్వీసులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ - కాన్పూర్, హైదరాబాద్- అయోధ్య మధ్యన వారానికి 4 రోజుల సర్వీసులు నడపనున్నారు. శనివారం నుంచి హైదరాబాద్ - ప్రయాగరాజ్

మిగతా 2 లో





## మంత్రి పొంగులేటి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు

16 ఢిల్లీ బృందాలు

ఏకకాలంలో 16 చోట్ల తనిఖీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు కొనసాగుతున్నాయి. ఢిల్లీ

మిగతా 2 లో

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ

### పశ్చిమ బెంగాల్‌లో పట్టుబడ్డ దొంగలు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కలకలం రేపింది. ఇంటి వాచ్‌మన్ తన స్నేహితుడితో కలసి దొంగతనానికి పాల్పడి పారిపోగా పశ్చిమ బెంగాల్‌లో వారిని పట్టుకున్నారు. కాంగ్రెస్

మిగతా 2 లో



## హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కీలక నిర్ణయం

నగరంలో పోస్టర్లు, కటౌట్లు, బ్యానర్లపై నిషేధం

.. వివరాలు 2లో

# చెస్ ఒలంపియాడ్ విజేతలకు సీఎం రేవంత్ భారీ నజరానా

## ఒక్కొక్కరికి రూ.25 లక్షల ప్రోత్సాహకాల ప్రకటన



హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): భారత్ తరపున చెస్ ఒలంపియాడ్ లో విజేతలుగా నిలిచిన తెలంగాణ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నజరానా ప్రకటించారు. ఒక్కొక్కరికి రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకాలను ఇస్తున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. చెస్ ఒలంపియాడ్ లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు అర్జున్, ద్రోణవల్లి హారిక శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం వారిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి దేశానికి గొప్ప పేరు తీసుకు రావాలని సూచించారు. తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికల మీద పతకాలు సాధించేలా తీర్చి దిద్దేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నట్టు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుభవార్త

**మొదటి పేజీ తరువాయి**

సచివాలయం వేదికగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. పురాతన కట్టడాలు కాపాడడమే లక్ష్యంగా సీఐఐతో రాష్ట్ర పర్యాటక శాఖ ఒప్పందం సైతం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా పురాతన బావులు దత్తత తీసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ రంగ సంస్థలు ముందుకొచ్చాయి. ఇకపై పురాతన బావులను ప్రక్షాళన చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు వారు చర్యలు చేపట్టనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి వారికి ఒప్పంద పత్రాలు అందజేశారు.

# నేడు హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా మంత్రి సితక్కను తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేసింది. రాష్ట్రపతికి స్వాగతం పలకడం నుంచి ఆమె నగరం విడిచి వెళ్లే వరకు రాష్ట్రపతి వెంటే వుండనున్నారు సీతక్క. రాష్ట్రపతి పర్యటనలో ఎక్కడా ఏ చిన్న అసౌకర్యం కలగకుండా కార్యక్రమాలను సమన్వయం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలి, కారా[illegible]నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు.

# గ్రూప్-1పై తెలంగాణ హైకోర్టులో విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. గతంలో తెలంగాణ ప్రభుత్వం రెండోసారి గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున జొన్నలగడ్డ సుధీర్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా హైకోర్టు ప్రిలిమ్స్ మాత్రమే రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని పిటీషనర్ వాదించారు. ఎస్టీ రిజర్వేషన్లు 6 నుంచి 10కి పెంచడానికి వీలులేదని తెలిపారు. అనంతరం, టీఎస్‌పీఎస్సీకి అన్ని అధికారలుంటాయని స్పెషల్ జీపీ (గవర్నమెంట్ ప్లీడర్) చట్ట బద్ధంగా ఏర్పాటైన సంస్థ నియాకాల కోసం నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించారు. ఇరుపక్ష వాదనల విన్న కోర్టు తదుపరి విచారణ సోమవారానికి (అక్టోబర్1కి) వాయిదా వేసింది.

# హైదరాబాద్ నుండి అయోధ్యకు విమాన సేవలు

**మొదటి పేజీ తరువాయి**

మధ్యన, హైదరాబాద్-ఆగ్రా మధ్యన వారానికి 3 రోజుల సర్వీసును ప్రారంభించనున్నారు. హైదరాబాద్ నగరం నుంచి ఒక్క నెలలోనే 7 నూతన సర్వీసుల ప్రారంభం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నూతన సర్వీసులు ఆయా నగరాల మధ్యన ప్రయాణికుల డిమాండ్‌ను నెరవేరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కొత్త సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కిషన్‌రెడ్డి ప్రయాణికులను కోరారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం

**మొదటి పేజీ తరువాయి**

సీరియస్ అయ్యింది. వచ్చే సోమవారం ఉదయం 10.30 గంటలకు కోర్టులో హాజరవ్వాలని నోటీసులు జారీ చేసింది. కాగా, అమీన్‌పూర్‌లో ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా కూల్చేసిన విషయం తెలిసిందే. పెద్దచెరువు కబ్జా చేసి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇళ్లు కట్టారని హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో, చెరువు పరిధిలోని పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు.

# కాకతీయ యూనివర్సిటీ భూమిలో అక్రమ నిర్మాణాలు..!



**మొదటి పేజీ తరువాయి**

కొనసాగారు. ఇటీవల అధికారులు యూనివర్సిటీ భూముల్లో ఫిజికల్ సర్వే నిర్వహించగా 229 సర్వే నంబర్ వర్సిటీ భూమిలో అశోక్‌బాబు ఇల్లు ఉన్నట్లుగా నిర్ధారించారు. సర్వేకు వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టి ఆ ప్రాంత వాసులను రెచ్చగొట్టారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారని మూడురోజుల్లో వివరణ ఇవ్వాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఏఆర్ అశోక్‌బాబుకు మెమో జారీ చేశారు. అదేవిధంగా కేయూలోని 229 సర్వే నంబర్ భూమిలో మరో ముగ్గురు ఉద్యోగుల ఇళ్లు ఉన్నాయని సర్వేలో తేలడంతో కేయూ పబ్లికేషన్ సెల్‌లో వెయిటర్‌గా పని చేస్తున్న ఎల్లస్వామికి, బయోకెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అటెండెంట్‌గా పని చేస్తున్న బుచ్చయ్యకు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌కు కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పని చేస్తున్న యాదగిరికి రిజిస్ట్రార్ మల్లారెడ్డి మెమోలు జారీ చేశారు.



# హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కీలక నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో పోస్టర్లు, కటౌట్లు, బ్యానర్లపై నిషేధం విధించింది. ఈ మేరకు శుక్రవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక నుంచి నగరంలోని ఏ గోడపైనా సినిమాలకు సంబంధించినవి, రాజకీయాలకు సంబంధించినవి, మరే ఇతర అడ్వర్టైజ్‌మెంట్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లు కనిపించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతేకాదు గోడలపై రాతలు కూడా రాయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా పోస్టర్లు పెడితే జరిమానా విధించాలని అధికారులకు ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఇప్పటికే ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల ఎఫ్‌టీఎల్‌లో, బఫర్ జోన్లలోని నిర్మాణాలను తొలగించడంలో హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అధికారాలను అప్పగించిన విషయం తెలిసిందే. ఇందులో నిర్వాసితులుగా మారే వారికి అండగా ఉండేందుకు సైతం జీహెచ్‌ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 14 మంది సిబ్బందిని నియమిస్తూ కమిషనర్ ఆమ్రపాలి మరో ఉత్తర్వు జారీ చేశారు. మరోవైపు మూసీ నదీ ప్రక్షాళనలో భాగంగా నివాసాలు కోల్పోయే వారికి పునరావాసం కల్పించేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిన సంగతీ తెలిసిందే. అర్హులైన నిర్వాసితులకు రెండు పడకల గదుల ఇళ్లను కేటాయించేందుకు మరోసారి రీ-సర్వే చేశారు. యజమానుల నుంచి ఇంటి పత్రాలు, ఆధార్ సహా ఇతర ముఖ్య వివరాలను సేకరించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు మధ్య సర్వే చేశారు. అంతేకాదు ఆక్రమణలను గుర్తించి మార్కులు వేశారు.

# మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. రానున్న ఐదేళ్లలో మహిళల కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు పెడతామని వెల్లడించారు. 17 రకాల వ్యాపారాల్ని గుర్తించి, వాటిపై మహిళకు వడ్డీలేని రుణాలు అందించి వారిని కోటీశ్వరులుగా తీర్చి దిద్దుతాం అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ ఊరు, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని సీతక్క పేర్కొన్నారు. కాగా పూర్తిగా గ్రామీణ ఉత్పత్తుల ప్రదర్శన అయిన సరస్ శుక్రవారం నుండి అక్టోబర్ 7 వరకు కొనసాగనుంది.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ



**మొదటి పేజీ తరువాయి**

సర్కారు ఏర్పడిన తర్వాత భట్టి కుటుంబం ప్రజాభవన్‌కు మారడంతో బంజారాహిల్స్ రోడ్డు నంబరు 14లోని ఆయన ఇల్లు ఖాళీగానే ఉంది. ఆ ఇంటి బాగోగులు చూసేందుకు రోషన్ మండల్ అనే వ్యక్తిని వాచ్‌మన్‌గా నియమించారు. ఈనెల 21న డిప్యూటీ సీఎం పీఎసవో భాస్కర్‌శర్మ వాచ్‌మన్‌కు ఫోన్ చేయగా కలవలేదు. అనుమానంతో ఆయన కార్యాలయ సిబ్బందిని ఇంటికి పంపించగా రోషన్ కనిపించలేదు. ఇటు ఇంటిలోపల పరిశీలించగా బెడ్రూం తలుపులు పగులగొట్టి ఉండగా కప్‌బోర్డులోని రూ.80 వేలు విలువ చేసే వెండి వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. దీనిపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను పరిశీలించారు. రోషన్‌మండల్ తన స్నేహితుడు ఉదయ్‌కుమార్ ఠాకూర్‌తో కలిసి చోరీ చేసి పశ్చిమ బెంగాల్‌కు పారిపోయినట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే అక్కడికెళ్లిన పోలీసులు ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో నిందితులుండగా రైల్వే పోలీసుల సాయంతో అదుపులోకి తీసుకున్నారు.

# మంత్రి పొంగులేటి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సోదాలు

**మొదటి పేజీ తరువాయి**

నుంచి వచ్చిన 16 బృందాలు ఏకకాలంలో 16 చోట్ల తనిఖీలు చేపట్టాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పొంగులేటి నివాసం, ఆయన వ్యాపార సంస్థల కార్యాలయాల్లో ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. ఆయన అనుచరులకు సంబంధించిన నివాసాలు, ఆఫీసుల్లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. కస్టమ్స్ డ్యూటీ ఎగవేత కేసులో నేపథ్యంతోనే ఈ సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ రైడ్స్‌కు సంబంధించి అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

# అక్టోబర్ 2 నుండి బతుకమ్మ పండుగ ప్రారంభం



**మొదటి పేజీ తరువాయి**

చరుస్తూ, పాటలు పాడుతుంటారు. తెలంగాణలో ఆడపడుచులు ఈ తొమ్మిది రోజులు ఎంతో సందడిగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో బతుకమ్మలను పేరుస్తుంటారు. ఆరో రోజు.. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు తప్ప మిగిలిన ఎనిమిది రోజులు వివిధ రకాల నైవేద్యాలు బతుకమ్మకు సమర్పించి, ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. అయితే ఈ ఏడాది బతుకమ్మ పండుగ తేదీలను ఒకసారి పరిశీలిస్తే.. ఆశ్వయుజ మాసంలో శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య రోజు (ఈ ఏడాది అక్టోబర్ 2 - బుధవారంన ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభం అవుతుంది. ఆశ్వయుజ శుద్ధ అష్టమి అంటే అక్టోబర్ 10వ తేదీన సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోనున్నారు.

అక్టోబర్ 2 (బుధవారం) భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య.. ఎంగిలిపూల బతుకమ్మ

అక్టోబర్ 3 (గురువారం).. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి.. అటుకుల బతుకమ్మ

అక్టోబర్ 4 (శుక్రవారం).. ఆశ్వయుజ శుద్ధ విదియ.. ముద్దపప్పు బతుకమ్మ

అక్టోబర్ 5 (శనివారం).. ఆశ్వయుజ శుద్ధ తదియ.. నాన బియ్యం బతుకమ్మ

అక్టోబర్ 6 (ఆదివారం).. ఆశ్వయుజ శుద్ధ చవితి.. అట్ల బతుకమ్మ

అక్టోబర్ 7 (సోమవారం).. ఆశ్వయుజ శుద్ధ పంచమి.. అలిగిన బతుకమ్మ

అక్టోబర్ 8 (మంగళవారం).. ఆశ్వయుజ శుద్ధ షష్టి.. వేపకాయల బతుకమ్మ

అక్టోబర్ 9 (బుధవారం ).. ఆశ్వయుజ శుద్ధ సప్తమి.. వెన్నముద్దల బతుకమ్మ

అక్టోబర్ 10 (గురువారం).. ఆశ్వయుజ శుద్ధ అష్టమి.. సద్దుల బతుకమ్మ


ఇక, ఆశ్వయుజ మాసం దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. కొన్ని చోట్ల పెద్ద బతుకమ్మ అని పిలుస్తారు. తెలంగాణలో బతుకమ్మ సందడి అంతా సద్దుల బతుకమ్మ రోజు ఉట్టిపడుతుంది. ఆరోజున ఇళ్లలో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ రెండింటిని పేర్చుతారు. చివరి రోజు నూతన వస్త్రాలు ధరించి మహిళలు బతుకమ్మ పాటలతో హుషారుగా వేడుకను జరుపుకుంటారు. ఈరోజు బతుకమ్మను నిమజ్జనం చేసిన అనంతరం పెరుగన్నం, పులిహోర, కొబ్బరిపొడి, నువ్వులపొడి, పులిహోర, ఇలా పలు రకాల నైవేద్యాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. సద్దుల బతుకమ్మతో 9 రోజుల పాటు వైభవంగా సాగిన బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి.

# జిల్లా కేంద్రాల్లో క్యాన్సర్ రీజినల్ సెంటర్ల ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

దశలో కొత్తగూడెం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, కరీంనగర్‌లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రాన్ని రూ.50 కోట్లతో ఆధునిక వసతులతో నిర్మించనున్నారు. ఆ తర్వాత దశలవారీగా మిగిలిన జిల్లా కేంద్రాల్లోనూ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం, స్క్రీనింగ్ చేయడం, ఆయా జిల్లాల్లో ఉన్న క్యాన్సర్ రోగులకు హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఆస్పత్రి వైద్యులు సూచించిన చికిత్సనందించడం వంటివి ఈ సెంటర్ల ప్రథమ లక్ష్యం.

ఇందుకోసం ఆయా కేంద్రాల్లో అంకాలజిస్టులను, రేడియాలజిస్టులను నియమించడంతోపాటు జిల్లా ఆస్పత్రుల్లో పనిచేసే వైద్యులకు, సిబ్బందికి శిక్షణ ఇస్తారు. అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచుతారు. ఇక వరంగల్‌లో ఇప్పటికే ఉన్న రీజినల్ కేన్సర్ సెంటర్‌ను హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఆస్పత్రి తరహాలో పూర్తి స్థాయి వైద్య సేవలందేలా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో కేన్సర్ మహమ్మారి ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ రీజినల్ సెంటర్ల ఏర్పాటు నిర్ణయం తీసుకుంది. ఐసీఎంఆర్ ఆధ్వర్యంలోని నేషనల్ కేన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ (ఎన్‌సీఆర్‌పీ) అంచనా ప్రకారం తెలంగాణలో రోజూ సగటున 150-160 మంది కేన్సర్ బారిన పడుతున్నారు. 2016లో కొత్తగా 43,129 కేన్సర్ కేసులు నమోదు కాగా, 2018 నాటికి ఆ సంఖ్య 52 వేలకు చేరింది. కాగా, 2030 నాటికి ఏటా



65 వేల మంది కేన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఎన్‌సీఆర్‌పీ హెచ్చరించింది. కేన్సర్ కారణంగా ఏటా 20వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మన దగ్గర 65 శాతం కేన్సర్లకు జీవనశైలి మార్పులు, కాలుష్యమే కారణమని నిపుణులు అంటున్నారు.

### ప్రస్తుతం ఎంఎన్‌జే ఆస్పత్రి ఒక్కటే..)

రాష్ట్రంలో ఓవైపు కేన్సర్ కేసులు పెరుగుతున్నా అందుకు తగ్గట్లుగా బాధితులకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1955లో ప్రారంభించిన ఎంఎన్‌జే ఆస్పత్రి ఒక్కటే ఇప్పటికీ కేన్సర్ రోగులకు చికిత్స అందిస్తోంది. ఆ తరువాత మరో కేన్సర్ ఆస్పత్రిని ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోయాయి. ఎంఎన్‌జే ఆస్పత్రిలో ప్రస్తుతం 750 పడకలున్నా రోగుల రద్దీకి అవి ఏమాత్రం సరిపోవడం లేదు. దాంతో డే కేర్ సిస్టమ్‌ను తీసుకొచ్చారు. కీమోథెరపీ చేసిన రోగులను ఒకటి రెండు గంటలపాటు అబ్జర్వేషన్‌లో ఉంచి, అదేరోజు సాయంత్రానికల్లా డిశ్చార్జ్ చేస్తున్నారు. తెలంగాణతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ నుంచి కూడా ఇక్కడికి రోగులు వస్తున్నారు. రోజూ 650-750 వరకు ఓపీ సంఖ్య నమోదవుతోంది. వరంగల్‌లో రీజనల్ కేన్సర్ సెంటర్ ఉన్నప్పటికీ అక్కడ పూర్తి స్థాయిలో వైద్యం అందడం లేదు.

### 70 శాతం మందికి కీమోథెరపీ అవసరం

కేన్సర్ రోగుల్లో 70 శాతం మందికి కీమోథెరపీ అవసరమవుతుంది. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి మూడు వారాలకు ఒకసారి కీమోథెరపీ చేయాల్సి ఉంటుంది. దీంతో కనీసం నెలకు ఒక్కసారైనా బాధితులు ఆస్పత్రులకు రావాలి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ కింద వారికి రవాణా చార్జీలు కూడా చెల్లిస్తున్నారు. ఇలా రోజుకు సుమారు రూ.20వేలు పేషెంట్ల రవాణా చార్జీలకే చెల్లిస్తున్నామని ఎంఎన్‌జే ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పెరుగుతున్న కేసులను దృష్టిలో పెట్టుకుని రీజినల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటుకు గతంలోనే జాతీయ ఆరోగ్య మిషన్ కింద నిధులిచ్చేందుకు కేంద్రం ముందుకొచ్చింది. అయితే నాటి కేసీఆర్ సర్కారు దృష్టి పెట్టకపోవడంతో అడుగు ముందుకుపడలేదు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## 'మరణశిక్ష'కు మళ్లీ ప్రాణ ప్రతిష్ఠ!

దేశంలో మరణశిక్ష అంతం కావడం లేదు. ఫీనిక్స్ పక్షి బూడిద కుప్పలోంచి తిరిగి లేచి వచ్చినట్టు మరణశిక్ష అప్పుడప్పుడు పుట్టుకు వస్తోంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అపరాజిత వుమన్ అండ్ చైల్డ్ (వెస్ట్ బెంగాల్ క్రిమినల్ లాస్ అమెండ్‌మెంట్) బిల్ 2024ను ఇటీవల తీసుకురావడమే దీనికి ఉదాహరణ. దీనికి కారణం కోల్‌కతా ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో డాక్టర్ పాశవికంగా అత్యాచారానికి, హత్యకు గురయ్యే సంఘటనే. పశ్చిమ బెంగాల్‌కు ఈ బిల్లు వర్తింప చేసేలా భారతీయ న్యాయ సంహిత 2023(బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ 2012 చట్టాల్లో మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది.

అత్యాచార నేరానికి మరణ శిక్ష తప్పనిసరి చేస్తూ పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించడంతో రాష్ట్ర గవర్నర్ పాత్ర కీలకమై, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదానికి పంపవలసి వచ్చింది. ఇదే విధంగా ఆగస్టు నెలలోనే అనేక రాష్ట్రాల్లో అత్యాచార బాధితులు దళితులు, ఆదివాసీ మహిళలు, చిన్నారులు అవ్వడం గమనార్హం. 2022 లోనే దేశంలో 31,516 అత్యాచార కేసులు నమోదయ్యాయి. అంటే ప్రతి గంటకు నాలుగు అత్యాచారాలు జరిగాయని చెప్పవచ్చు. వీటిలో 248 కేసులు అత్యాచారంతోపాటు హత్య/ సామూహిక అత్యాచారాలుగా నేషనల్ క్రైమ్స్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించింది. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో క్రమంగా 5399, 3690, 3029 వంతున ఈ కేసులు టాప్‌లో ఉన్నాయి. 2023 అంతానికి ప్రపంచంలో మూడొంతుల దేశాలు మరణశిక్ష విధించడాన్ని రద్దు చేశాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక వెల్లడించింది. 112 దేశాలు పూర్తిగా మరణశిక్షను రద్దు చేసేశాయి. 144 దేశాలు తమ చట్టం లోను, ఆచరణ లోను మరణశిక్షను ఉపసంహరించుకున్నాయి. 55 దేశాలు ఇంకా మరణశిక్షను విధిస్తున్నాయి. దక్షిణాసియాలో భూటాన్, నేపాల్ దేశాలు అన్ని నేరాలకు మరణ శిక్షను నిర్మూలించగా, మాల్దీవులు, శ్రీలంక దేశాలు మాత్రం ఆచరించడం లేదు. భారత్, అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, మరణశిక్షను అమలు చేస్తున్నాయి. 2023 లో భారత్ 120 మరణ శిక్షలను అమలు చేసిందని ప్రాజెక్టు 39 ఎ వెల్లడించింది. 2022లో కూడా 167 వరకు భారత్‌లో మరణశిక్షలు అమలయ్యాయి. 2023 ఆఖరి నాటికి భారత్‌లో మొత్తం 561 మంది మరణశిక్షకు గురయ్యారు. 2019 లో 378 మరణశిక్షలు అమలు కాగా, అప్పటి నుంచి క్రమంగా ఈ సంఖ్య పెరుగుతూ వచ్చింది. మరణశిక్ష విధింపబడిన వారు చాలా సంవత్సరాలు శిక్ష అమలు కోసం నిరీక్షించడం, వీరిలో చాలా మంది తరువాత నిర్దోషులు కావడం వంటి ఉదంతాలు ఉన్నాయి. అలాంటివారిలో కొందరు మానసికంగా, భౌతికంగా, అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం లభించలేదు. జైళ్లలో వ్యవస్థాపరమైన లోపాలతో కులమత వర్గ వివక్ష వంటి అమానవీయ పరిస్థితులతో కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. బలహీన వర్గాలకు చెందిన విచారణ ఖైదీలు తమను తాము రక్షించుకోలేకపోతున్నారు. దేశంలోని ఖైదీల్లో మూడింట నాలుగొంతుల మంది ఇలాగే జైళ్లలో మగ్గుతున్నారు. ఇండియన్ పీనల్ కోడ్‌కు బదులుగా భారతీయ న్యాయ సంహిత అమలులోకి వచ్చినా, మరణశిక్ష విధించాల్సిన నేరాల సంఖ్య మాత్రం 12 నుంచి 18 కి పెరగడం గమనార్హం. హత్యతో కూడిన లైంగిక నేరాలకు 2023లో సెషన్స్ కోర్టులు మరణశిక్షలనే విధించాయి. మహిళలు, చిన్నారులపై లైంగిక నేరాల్లో బాధితులు హత్యకు గురైతే తరచుగా ప్రజాగ్రహం పెల్లుబకడమే కాదు, చివరకు నిందితులకు మరణశిక్ష విధించాలన్న డిమాండ్ కొన్ని వర్గాల నుంచి ఎక్కువగా వస్తోంది. దేశ మత, సాంఘిక సంస్కృతిలో 'సంహారం' అన్నది ఒక భాగంగా పాతుకుపోయింది. ఉదాహరణకు దేవతలు దుష్టశక్తులను సంహరించడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. అదే బాధితులకు సరైన న్యాయం అన్నది 'ధర్మం'గా భావించబడుతోంది. న్యాయ వ్యవస్థలోనూ ఇది ప్రతిబింబిస్తోంది. కొన్ని చోట్ల నిందితులకు అక్కడి సమాజాలే మరణ శిక్షలు విధిస్తున్నాయి. అయితే ఇలాంటివి వెలుగులోకి రావడంలేదు. గృహహింస నేరాలే కాదు, అపరిచితుల నుంచి కూడా మహిళలకు లైంగిక దాడులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో మరోవైపు సామూహిక అత్యాచారాలతో సహా లైంగిక నేరాలను నిరోధించడానికి మరణశిక్ష అంతగా అవసరమైన చర్య కాదని జస్టిస్ వర్మ కమిటీ సిఫార్సులు చేయడం ఆలోచించాల్సిందే.

# కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




నారాయణ్ పేట జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారము సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని సెప్టెంబర్ 28 న జరిగే జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా విజయవంతము చేయలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ కోరారు. శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర జరిగే ధర్నాలో అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు, 108, 102,104, సిబ్బంది విద్యుత్, విద్యా, తహశీల్దార్, మండల పరిషత్,మునిసిపల్, ఉపాధి హామీ, ఐకెపి, తదితర కార్యాలయాల్లో పనిచేసే కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. విలేకర్ల సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, జోషి పాల్గొన్నారు.

# గ్రామంలో మండల స్థాయిలో పోషణ అభియాన్ కార్యక్రమం



పాలకవీడు, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో గురువారం రోజున పోషణ అభియాన్ (ఐసిడిఎస్) కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. మానవాళి ఆరోగ్యం కోసం ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని జరుపుకుంటారు, ఇట్టి కార్యక్రమానికి గర్భిణీలు, తల్లులు, కిషోర బాలికలు హాజరైనారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో లక్ష్మి, గ్రామ పెద్దలు ఎస్వి సుబ్బారావు, సూపర్వైజర్ రమాదేవి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువగా తినాలని వాటిలో గోంగూర, చింత చిగురు, పాలకూర, తోటకూర ఇలాంటి ఆకుకూరలు ఎక్కువ తినాలని ఆకుకూరాలలో ఐరన్ ఎక్కువగా ఉంటుందని, ఇటువంటి ఆకుకూరలు మనకు తక్కువ ధరల్లో, మన గ్రామాల్లో దొరికేవని, వాటిని పెంచుకోవడానికి మనకు అవకాశం ఉంది అని మరియు మునగాకు మనం పప్పులో గాని రొట్టెల్లాగా చేసుకొని తీసుకుంటే మనకు ఆరోగ్యంతో పాటు, రక్తహీనత లేకుండా ఉంటుందని చెప్పారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. మన పిల్లలందరికీ రోడ్ ప్రక్కన దొరికే ఫాస్ట్ ఫుడ్స్ బర్గర్లు ఫ్రైడ్ రైస్, బిర్యానీలు ఇటువంటివి అలవాటు చేస్తూ ఉంటున్నాము. పిల్లలతో పాటు మనం కూడా తింటున్నాం, అవి ఎక్కువగా తినకూడదు ఏదైనా సరే మనం ఇంట్లోనే వండుకొని మంచిగా తినాల్సిన అవసరం ఉంది ఎక్కువగా పప్పు, ఆకుకూరలు, పెరుగు, మజ్జిగ ఇవన్నీ కూడా ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఉంది, మనం తినేటటువంటి ఆహార పదార్థాల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది, కోటి విద్యలు కూటి కోసమే అన్నారు. పెద్దలు మనం ఎన్ని లక్షలు సంపాదించినా కూడా అవన్నీ కూడా మనం తినే తిండి కోసమే అని మనం గుర్తు పెట్టుకోవాలి, ఈ మధ్యకాలంలో మనందరం కూడా చూస్తూనే ఉన్నాం ఒక ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే వాళ్ళ ఇంట్లో ఉన్న నలుగురు, ఐదుగురు కూడా వ్యాపిస్తున్నది, ఒకరి తర్వాత ఒకరికి, ఒకరి తర్వాత ఒకరికి వస్తూ ఉన్నది, రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది, రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి పాలు పండ్లు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలి, ఎక్కువగా తినకూడదు, మరి తక్కువగా తినకూడదు మన శరీరంలో రక్తము పర్సంటేజీ చాలా తక్కువగా ఉండటం వల్ల మనకి వ్యాధులు అనేవి ఎక్కువగా వస్తున్నాయి, వీటికోసం మనమేమి చేయాలంటే రక్తం ఎక్కువగా వచ్చేటటువంటి ఆహార పదార్థాల మీద మన దృష్టి పెట్టి వాటిని ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు వసుంధర, నిర్మల, కళమ్మ, ధనమ్మ ,మణి, విజయలక్ష్మి, జానకమ్మ, ప్రేమలత, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాదయులు కొండా లింగయ్య, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిరణ్, అంబటి శేషు, వెచ్చాల శ్రీకాంత్ మరియు మండల పరిధిలోని గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన, వాల్ పెయింటింగ్ పోటీలో గెలుపొందిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు

### స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా




ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఉన్నత పాఠశాలలో ఆత్మకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు వాల్ పెయింటింగ్ పోటీ నిర్వహించారు. ఇట్టి పోటీలో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం రోజు ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చదువుతోపాటు నైపుణ్యాలలో రాణించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ పట్టణ ప్రముఖులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### ఆదివాసి నాయకులు ఉద్యోగులు



ములుగు, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఆదివాసి ఫారెస్ట్ ఉద్యోగి పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ఆదివాసి నాయకులు, ఉద్యోగులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ 26-09-2024 రాత్రి 11:30 ప్రాంతంలో తాడ్వాయి రేంజ్ లో దామరవాయి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో భాగంగా జేసీబీని స్వాధీన పరుచుకొని తాడ్వాయి అటవీ కార్యాలయం నకు తరలించు సమయంలో తాడ్వాయి సమీపం లో అటవీ అధికారులపై దాడి చేసి హతమార్చుటకు ప్రయత్నించి ఎఫ్ఎస్ఓ వినోద్, ఎఫ్బీఓ శరత్ ల తల మూడు చోట్ల పగిలి, అతని చేతి వేళ్ళు ముక్కలుగా విరిగేలా అత్యంత దారుణంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులు క్రమ క్రమంగా ఇక్కడ పట్టు సాధించి వ్యాపారాలు చేస్తూ రాజకీయంగా నిలదొక్కుకొని ఒక పద్ధతి ప్రకారం అడవి పైన ఆదివాసుల పైన దాడులకు పూనుకుంటున్నారు అని పద్ధతి మార్చుకోకపోతే ఆదివాసులు చేతిలో గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఏఈఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, ఏఐఏఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, తుడుం దెబ్బ వ్యవస్థాపక సభ్యులు రేగ నరేంద్ర కుమార్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శులు ఆరెం నారాయణ, మల్లెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం



### ♦ ఉద్యమకారులు ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకరాచారి

జవహర్ నగర్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాధనకు ఊపిరిపోసింది ఉద్యమకారులేనని, స్వాతంత్రోద్యమంలో పోరాడినవారికి దక్కిన గౌరవం తెలంగాణ ఉద్యమకారులకు కూడా దక్కాలని తెలంగాన ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్ చారి అన్నారు. హరిహరకళాభవన్లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్నగర్ కార్పొరేషన్లోని ఉద్యమకారులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేక లలితాయాదవ్, జిట్టా శ్రీనివాస్ డ్డి, ప్రకాశ్, వెంకటేష్, సిద్ధులుయాదవ్, పౌలు, వెంకటేష్, సోమయ్య, నర్సింహా, కృష్ణయాదవ్, ఎల్లస్వామి, రమేషాచారి, అహ్మద్పాషా, నర్సింహాయాదవ్, కాశీం, గణేష్, ఉపేందర్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నాగారం, సెప్టెంబర్ 27 (తీన్మార్ ప్రతినిధి): స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ కే.చంద్రశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



గోవిందరావుపేట, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బజార్ల వెంకన్న వీఆర్ఏ చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షులతో సహా గ్రామం పార్టీ అధ్యక్షులు అందరం కలిసి వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారి అబ్బాయిని ధైర్యంగా ఉండాలని ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ మీ అండ ఉంటుందని మీరు ఆధ్వర్య పడొద్దు మీరు ధైర్యంగా ఉండాలని మాజీ గ్రంథలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, రామకృష్ణ మండల ఉప అధ్యక్షులు, లాకావత్ చందులాల్ ఎక్స్ ఎం పి టి సి, జె కొమురయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం నూతన తాసిల్దారుగా చాంద్ పాషా శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన తాసిల్దార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షులు ఎండి రఫిక్ నాయకులు మనివర్ధన్ రెడ్డి, గంగాబాయ్, నాగేష్, షంషీర్ యాదగిరి, శ్రీను అంజి తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన మృతుల కుటుంబాలకు చల్లా ధర్మారెడ్డి పరామర్శ

పరకాల నియోజకవర్గం, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం పెద్దాపూర్ మరియు గుడేప్పాడు గ్రామాల్లో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మహతి శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భాదిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గుడెప్పాడ్ మాజీ ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే గారు పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**మృతుల వివరాలు:**

పెద్దాపూర్ గ్రామంలో ఒర్రె స్వామి మరియు గోనే కమలమ్మ గూడెప్పాడ్



గ్రామంలో మేక సరోజన, తీనేటి లక్ష్మీ. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి

**♦ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నరసింహా స్వామి బిసి సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ,జిల్లా అధికారి, కార్యాలయం మహబూబాబాద్ వారిచే జారీ చేయనైనది.

# 4వ బెటాలియన్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా వేడుకలు



మామునూర్, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): నాలుగవ బెటాలియన్ లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కమాండెంట్ బి.రాంప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ బి రాంప్రకాష్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాలే జీవితంగా బతికి భారత స్వాతంత్రోద్యమం, నుంచి మొదలుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలిదశ, మలిదశ ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకోవడమే కాకుండా తెలంగాణ వచ్చేవరకు ఏ ఒక్క పదవి తీసుకోనని చెప్పి ఆచరించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, రవి, సర్వర్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ, అధికారులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**- అక్రమ కేసులతో బిసి ఉద్యమాన్ని అపలేరు**

**- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి**

**- అచ్చునూరి కిషన్ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు**






ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బిసి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిత్యం తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలను చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై రెడ్డి జాగృతి వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ ఒక సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రతి రోజు మార్నింగ్ న్యూస్ లో బిసిలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురౌతున్నారు అని, అభివృద్ధికి అమడ దూరంలో అగ్రకులాల నెట్టివేయబడుతున్నాయి, విద్యా, వైద్య, రాజకీయ, సామాజిక, న్యాయ, అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుంటే బిసి సమాజాన్ని మేల్కొలిపే ప్రయత్నాలు చేస్తుంటే అది చూసి ఓర్వలేక బిసి ఉద్యమాన్ని ఎలాగైనా నీరుగార్చాలని కుట్రపన్ని ఈరోజు రెడ్డి జాగృతికి సంబంధించిన వ్యక్తులు ఘటకేసరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు. తీన్మార్ మల్లన్న పై గత కేసీఆర్ ప్రభుత్వం అనేక రకాలుగా బెదిరింపులు, దాడులు, అక్రమ కేసులు, జైల్లో నిర్బంధించినప్పడే ఎవరికి భయపడలేదు, తలవంచలేదు. ఇంకా రెట్టించిన ఉత్సాహంతో గత తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వాన్నే గద్దెదించిన మహా శక్తి, బిసిల, సామాన్య ప్రజల గొంతుకు తీన్మార్ మల్లన్న అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. మీరు ఇప్పుడు తీన్మార్ మల్లన్న పై పెట్టిన కేసులు కొత్త ఏమీ కాదు. బిసి సమాజం చైతన్యానికి ప్రతీక కావున తస్మాత్ జాగ్రత్త అని రెడ్డి జాగృతిని తీన్మార్ మల్లన్న టీమ్ హెచ్చరిస్తుంది.

# పర్యాటక దినోత్సవం సందర్బంగా అలరించిన సతీష్ మహిళా డప్పు బృందం

గరిడేపల్లి, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టూరిజం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ టూరిజం సంస్థ నిర్వహించిన జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మహిళా డప్పు కళా బృందం కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు. తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ గారి సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు. నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవంలో పాల్గొన్న సతీష్ మహిళా డప్పు కళాకారులందరు హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.




# ఉద్యోగులపై దాడులు చేస్తే చట్ట రిత్య చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం దామరువాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం అమానుషమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారని, దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# దేశం కోసం పని చేయడం గర్వకారణం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): దేశం కోసం పని చేయడం ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన అగ్నిపత్ స్కీం ద్వారా అగ్ని వీర్ వాయు కార్యక్రమం గురించి విద్యార్థులకు, యువతి యువకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం పనిచేయడం చాలా గర్వకారణమైన విషయమని జిల్లా నుండి ఆర్మీ, నేవీ, ఏవియేషన్ లో చేరి దేశానికి సేవ చేయాలని తద్వారా తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 17 నుండి 21 సంవత్సరాల లోపు యువత అగ్నిపత్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించడానికి హైదరాబాద్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు క్లుప్తంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి, యువత దేశ సేవకు ముందుకు అడుగు వేయడానికి చక్కని సమయమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఉపాధి కల్పన అధికారి శ్యామల, అగ్నిపత్ శిక్షకులు సందీప్, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

**■ స్వార్థం కోసం కాకుండా కోసం పోరాటం చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ**

**■ జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**




ములుగు జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): స్వయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జ్యోతి ప్రజలను చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సిహెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డిపి జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- పిలుపునిచ్చిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 27 (తీన్మార్ న్యూస్): హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నడికూడా మండలం నార్లాపూర్ గ్రామ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కొమురవెల్లి ప్రకాశం వైశ్య సంఘం నాయకులు,బైరగాని శ్రీనివాస్ మాజీ వార్డు మెంబర్, మూటపోతుల సంతోష్ మాజీ వార్డు మెంబర్, బైర గాని బుచ్చయ్య గౌడ సంఘం నాయకులు, కుల కొట్టు వీరస్వామి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లోనై బిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద బోయిన రవీందర్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బికినీ వేసుకునేందుకు భార్య కోసం రూ. 418 కోట్లు ఖర్చు

దుబాయ్ : ఏ భార్యకు ఏ భర్త అయినా ఏం బహుమతిగా ఇస్తాడు. చీరలో నగలో ఇస్తాడు. లేకుంటే నీకు ఇష్టమైంది ఏదైనా కొనుక్కో అంటూ ఎంతో కొంత నగదు ఆమె చేతికి ఇస్తాడు. కానీ దుబాయ్లో బిలియనీర్ వ్యాపారవేత్త మాత్రం ఏకంగా ఓ ద్వీపాన్నే కొనేశాడు. అది కూడా ఆమె బికినీ వేసుకున్నప్పుడు ఎటువంటి ఇబ్బంది పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాడు.ఈ భార్యా భర్తల ఖరీదైన ఈ ప్రేమ వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దుబాయ్కు చెందిన మిలియనీర్, వ్యాపారవేత్త జమాల్ అల్ సదాక్ తన భార్య సౌదీ అల్ నదాక్ కోసం హిందూ మహాసముద్రంలో ఓ ద్వీపాన్ని కొనుగులు చేశారు. అది కూడా దాదాపు 50 మిలియన్ల డాలర్లతో కొను గోలు చేశారు. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం రూ. 418 కోట్లు. తన కోసం తన భర్త కొనుగోలు చేసిన ఈ ద్వీపం విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- ముగిసిన డి ఎస్ స్మారక క్రీడా పోటీలు**

**- ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం**



కంఠేశ్వర్ : చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఆకాష్ పూరీ జగన్నాత్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డి.ఎస్ స్మారక క్రీడా పోటీలు ఐదు రోజులపాటు కొనసాగగా శుక్రవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ యువ హీరో పూరి ఆకాష్ హాజరయ్యారు. పూరి ఆకాష్ రాకతో గ్రౌండ్లోని క్రీడాకారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజు ల్లో విద్యతోపాటు క్రీడలు అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఎంతో సంతోషంగా క్రీడలు ఆడారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారుల కోరిక మేరకు ఓ సినిమా డైలాగ్ కోట్టి అదరగొట్టారు. మొదట విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మ్యాజిక్ షో నిర్వహించగా మ్యాజిక్ షో గ్రౌండ్లో ఉన్నా అందరినీ అబురపరచారు. అనంతరం నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ఆధ్వర్యంలో స్వర్గీయ ధర్మపురి జయంతిని పురస్కరించుకొని ముఖ్య అతిథులు విద్యార్థిని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్స్ సొసైటీ అధ్యక్షులు ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ.. స్వర్గీయ ధర్మపురి శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూన్నతమైన వ్యక్తి ధర్మపురి శ్రీనివాస్ అని అన్నారు. విద్య సాగర్ రెడ్డి, సాయిలు మా నాన్నగారికి చాలా ఆప్తుడు. ఈ జిల్లాలో స్పోర్ట్స్ రంగానికి వీరిద్దరూ కూడా నాకు రెండు భుజాలయ్యి బరువు మొత్తం వారు శ్రమ పడ్డది అని, చాలా తక్కువ తాను చేసిన కానీ క్రెడిట్ మొత్తం నాకు ఇస్తున్నారు. అప్ కమింగ్ హీరో వాళ్ళ నాన్న గురించి ఎంత చెప్పినా తక్కువే. అతనే పూరీ జగన్నాథ్ అబ్బాయి ఆకాష్ పూరి జగన్నాథ్ రావడం సంతోషం అని తెలియజేశారు. అనంతరం క్రీడలలో క్రీడా విజేతలు ఖో ఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం ఎం జె పి టి డి సి డబ్ల్యు ఆర్ ఎస్ కంజర ద్వితీయ స్థానం టీజీ ఎంఆర్ఎఫ్ డబ్ల్యు ఆర్ చందుర్ కబడ్డీ పాఠశాల బాలుర విభాగంలో ప్రథమ స్థానం కాకతీయ ఒలంపియాడ్ నిజామాబాద్ ఎం జె పి ధర్మారం ద్వితీయ స్థానం, బాస్కెట్బాల్ పాఠశాలల బాలుర విభాగంలో నిర్మల హృదయ నిజామాబాద్ ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం ఇందుర్ పాఠశాల నిజామాబాద్, లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సినీ హీరో ఆకాష్ పూరితోపాటు కమిటీ సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సురేందర్,గౌతమ్, సాయిలు,పి ఈ టి ల సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, శోభ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆ రెండు గ్రామాలకు అరుదైన అవార్డులు



హైదరాబాద్, సెప్టెంబర్ 27: తెలంగాణ రాష్ట్రానికి రెండు జాతీయ అవార్డులు వరించాయి. ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్, సోమశిల అవార్డులు పొందాయి. 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో "క్రాఫ్ట్స్" కేటగిరీలో ఉత్తమ గ్రామంగా నిర్మల్ ఎంపిక కాగా.. "స్పిరిచ్యువల్ - వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామం ఎంపికైంది. ఈరోజు (శుక్రవారం) ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్రం ఈ అవార్డులను ప్రదానం చేసింది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్, సోమశిల ఎంపికైన నేపథ్యంలో ఆ గ్రామాలకు చెందిన అధికారులు అవార్డులను అందుకున్నారు. నిర్మల్ జిల్లా నుంచి అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్, ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్. పెంటయ్య... సోమశిల నుంచి పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా ఈ అవార్డులను అందుకున్నారు. కాగా.. ఒక దేశ ఆర్థిక ప్రగతిని ప్రభావితం చేసే అంశాల్లో పర్యావరణం ఒకటి. ప్రతిదేశంలోనూ చూడదగ్గ ప్రదేశాలు, కట్టడాలు అనేకంగా వుంటాయి. వాటిని అభివృద్ధిపరిచి పర్యాటక కేంద్రాలుగా మార్చి ఆదాయ వనరులుగా తీర్చితే దేశం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీని ది వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసింది. పర్యాటక అంశాల్లో ఈ అంతర్జాతీయ టూరిజం సంస్థ ప్రపంచ వేదికగా పనిచేస్తోంది. ఇది ఒక్కో సంవత్సరం ఒక్కో కాన్సెప్ట్ పేరిట వరల్డ్ టూరిజం డే నిర్వహిస్తోంది. ఈ ఏడాది "పర్యాటకం- శాంతి" నినాదంతో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. పర్యాటక రంగం అభివృద్ధిలో పయనించాలంటే ముందుగా ప్రభుత్వాలు అవసరమైన నిధులను సమకూర్చాలి. పర్యాటక ప్రాంతాల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని అక్కడ సదుపాయాలను తీర్చాలి. అంతకంటే ముఖ్యంగా ఆయా పర్యాటక ప్రాంతాల గురించి విస్తృతమైన ప్రచారం ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అప్పుడే ఆయా పర్యాటక ప్రాంతాలను సందర్శించాలన్న ఉత్సాహం ఏర్పడుతోంది. తెలంగాణలో ఎన్నో అందమైన ప్రదేశాల ఉన్నాయి. ఉరుకులు పరుగుల జీవితానికి కాస్త విరామం ఇచ్చేందుకు అనేక మంది మంచి మంచి ప్రదేశాలకు వెళ్లాలని అనుకుంటుంటారు. ప్రకృతి అందాలు, చుట్టూతా పచ్చదనంతో ఉండే ప్రదేశాలను పర్యాటకులు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. అనంతగిరి హిల్స్, వరంగల్ భద్రకాళీ టెంపుల్, వేయి స్తంబాల గుడి, నిర్మల జిల్లాలోని బాసర ఆలయం, నిర్మల్ కోట, ఆదిలాబాద్ జైనాత్ ఆలయం, గాయత్రి, కుంటారి, పొచ్చెర జలపాతాలు, నిజామాబాద్‌లోని కంఠేశ్వర్ ఆలయం, డిచ్‌పల్లి రామాలయాలు, సారంగాపూర్ హనుమాన్ మందిర్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాచీన ఆలయాలు, వారసత్వ ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఖిల్లాలు, జలపాతలు ఎన్నో తెలంగాణలోని 33 జిల్లాలో విస్తరించి ఉన్నాయి.

# ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికను విస్మరిస్తుంది..




ఆర్మూర్ : ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలను విస్మరిస్తుందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్లుగా సన్నధాన్యాన్ని ,దొడ్డు ధాన్యాన్నికి రూ.500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చెయ్యాలనీ, పత్తినీ సీపీఐ తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ.15వేల రూపాయలు మద్దతు ధరతో కొనుగోలు చేయాల నీ పత్తికి రూ.500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఏఐపి కె ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కుమార్ నారాయణ్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి. దేవారం తో కలిసి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ మొదటి వారం నుండి దాన్యం కొనుగోలు కేంద్రాలను 7139 ఏర్పాటు చేసి రాష్ట్రంలో కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ముందుచూపుతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షిస్తున్నట్టు తెలిపారు.. సుమారుగా 60 లక్షల ముప్పై తొమ్మిది వేల ఎకరాలలో వరి సాగు చేయబడిందని ప్రకటించారు. ఇందులో దొడ్డు ధాన్యం 23 లక్షల 58 వేల ఎకరాలలో సాగు చేయబడిందని, 58 లక్షల 18 వేల టన్నులు దొడ్డు ధాన్యం దిగుబడి వస్తుందని మంత్రివర్యులు ప్రకటించారు. దొడ్డు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వకుండా ఎగనామం పెట్టి నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ఆ రైతులు ఏం పాపం చేశారని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ప్రశ్నిస్తుంది. సన్నధాన్యాలను కొనుగోలు చేస్తామని అందుకు క్వింటాల్కు రూ.500 రూపాయలు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికల అభయహస్తం మేనిఫెస్టో పేజీ నెంబర్ 7 లో వరంగల్ రైతు డిక్లరేషన్ చాప్టర్ 3 లో పేర్కొన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాణ 15 వేల రూపాయలు.. మూడవ అంశంలో అన్ని పంటలను మెరుగైన మద్దతు కొనుగోలు చేసి ప్రతి పంటకు రూ.500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించారు. 8వ పేజీలో వరి ధాన్యం మద్దతు ధరకు అదనంగా రూ.500 రూపాయలు ఇస్తామని ఆ రకంగా 10 పంటల పేర్లను కూడా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించే మంత్రి దొడ్డు ధాన్యానికి బోనస్ లేదని ప్రకటించడంలో తమ ఎన్నికల ప్రణాళికను గంగలో కలపడమే కాకుండా రైతుకు ద్రోహం చేసిన వారు అవుతారు. ఎలాంటి షరతు లేకుండా దొడ్డు ,సన్నధాన్యాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి రూ.500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. భారీ వర్షాలతో ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల్లో దాన్యం అక్కడక్కడ తడిసినవి వచ్చిన.. పత్తి ఎక్కువ తేమ శాతం ఉన్న ప్రభుత్వం కొనుగోలు చేయాలని పేర్కొంటున్నాం. తమ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లుగా ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతులకు ఇప్పటికీ అమలు కాలేదని%ా% ఇందిరమ్మ రైతు భరోసా ఎకరాన రూ.15 వేల రూపాయలు అతి గతి లేదని చేతగాని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులను మోసం చేయడం సరికాదని, రైతులు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తున్నా టు తెలిపారు. (సీసీఐ)పత్తి తీత ఇప్పటికే ప్రారంభమైంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం పత్తి రైతులను 8 శాతం తేమ ఉండాలని ఎక్కువ ఉంటే కొనుగోలు చేయమనిమోసం చేసినట్లుగానే ఈ సంవత్సరం కూడా అదే పాట పాడుతుంది.. ప్రైవేటు వ్యాపారులు తీసుకు వస్తే రైతుల పేరుతో తేమశాతం ఎక్కువ ఉన్న కొనుగోలు చేసి పంపుతారు.. ఈ మోసం రైతు సంఘం ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుంది.. స్పందన కరువవుతుంది.. ఈ వర్షాల మూలంగా తేమశాతం 10 నుంచి 15 వరకు ఉన్న.. సీసీఐ క్వింటాల్కు 15 వేల రూపాయలు చొప్పున తప్పనిసరిగా కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా పత్తికి, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. వర్షంలో తడిసిన పత్తి.. ధాన్యం, పెసర, మొక్కజొన్న, తదితర పంటలను ఎలాంటి కొర్రీ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్ చేస్తుంది.. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లుగా అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్ర్యమంలో అఖిలభారత ప్రగతిశీల యు రాజన్న, ఏరియా ప్రధాన కార్యదర్శి గంగారం.. ఇస్తారు.రమేష్. ఐఎఫ్టియు నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# జైళ్లలో మగ్గుతున్న వారిలో 75 శాతం విచారణ ఖైదీలే..!

**130 ఏళ్ల నాటి చట్టాలను రద్దు చేసిన ఘనత మోదీదే..**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**




హైదరాబాద్: జైళ్లలోని లోపాలను తొలగించి నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టం అమలు,మోదీ, అమిత్ షా ఆధ్వర్యంలో జైలు వరిపాలనలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్రా జస్తాన్ జైపూర్ లో జైళ్లశాఖ మహిళా అధికారుల జాతీయ సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి

దేశవ్యాప్తంగా జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75 శాతం మంది విచారణ ఖైదీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు న్యాయ సేవలు అందించడంతోపాటు జరిమానాల చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించే విషయంలో ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. . రాజస్తాన్ జైపూర్ లో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్, డెవలప్‌మెంట్ బిపి ఆర్ డి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ల పరిపాలనలో మహిళా అధికారులు, 4వ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రసంగించారు. ఏమన్నారంటే. 130 ఏళ్ల నాటి జైలు చట్టాలను రద్దు చేసి ఆదర్శ కారాగార, సంస్కరణ సేవా చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా లదే. నేరస్తులను నిర్బంధించడం, ఆంక్షలు విధించడానికే 1894 నాటి జైలు చట్టాలు పరిమితమ య్యాయి. ఖైదీలలో మార్పు తీసుకొచ్చి పునరావాసం కల్పించాలనే మానవతా ధృక్పథంతోనే నూతన చట్టాల అమలు చేస్తున్నాం. జైళ్లలో సంస్కరణలు, పరిపాలన, నిర్వహణతోపాటు కొత్త చట్టాల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. జైళ్లలోని లోపాలను తొలగించి, జైలు నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. జైళ్లలో సంస్కరణల కోసం ఆధునిక సాంకేతికను వినియోగించాల్సిన అవసరం ఉంది. ఖైదీలపై నిఘా, పాలనలో పారదర్శకత కోసం బయోమెట్రిక్ సిస్టమ్, సీసీటీవీ వ్యవస్థ, ఆర్ఎఫ్ఐడి వంటి సాంకేతికతలు, వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాలను అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారింది. జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75 శాతం మంది విచారణ ఖైదీలే. భారతీయ నూతన న్యాయ, సాంకేతిక చట్టం ద్వారా ఖైదీలకు తగిన సహాయం అందించాల్సిన అవసరం ఉంది. మహిళా ఖైదీ ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహారం, నివాసం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. జైలు సిబ్బంది మానవతా కోణంలో ఆలోచించి ఖైదీల్లో మార్పు తేవాలి. పునరావాసంలో సహాయపడాల్సిన అవసరం ఉంది. జైళ్ల భద్రత మెరుగుపర్చడం, ఆధునిక సాంకేతికను ఉపయోగించి ఖైదీల పునరావాసం లో సహాయపడేందుకు రూ.950 కోట్లతో ప్రణాళికను రూపొందించాం. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జరిమానాలు చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించేందుకు ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నం. జైళ్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులు అనేక సవాళ్లను ఎదుర్కొంటు న్నారు. కష్టతరమైన జైళ్లలో మహిళా అధికారులు ధైర్యంగా విధులు నిర్వహిస్తుండటం అభినందనీయం.ఖైదీల్లో మార్పు తెచ్చేందుకు జైలు అధికారులు మరింతగా శ్రేష్టమైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. కొత్త క్రిమినల్ చట్టాల అమలులో భాగంగా పోలీసులు, జైళ్లు, ప్రాసిక్యూటర్లు, న్యాయ అధికారుల, ఫోరెన్సిక్ నిపుణుల సామర్థ్యాన్ని పెంపొందించడంలో నేర న్యాయ వ్యవస్థ బీపీఆర్ డి, అసాధారణ పాత్ర పోషిస్తుంది. కొత్త క్రిమినల్ చట్టాలకు సంబంధించి ఇప్పటివరకు 325 కోర్సులను అందించిన బీపీఆర్ డీ సంస్థ ఇప్పటి వరకు నేరుగా 4476 మంది జైలు సిబ్బందికి శిక్షణనిచ్చింది.

# హైడ్రా బాధితులకు అండగా గులాబీ దళం

హైదరాబాద్: హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బలిసినోడికి ఒక న్యాయం, పేదోళ్లకు మరొక న్యాయం అంటే ఊరుకునేది లేదన్నారు. దమ్ముంటే పర్మిషన్లు ఇచ్చినోళ్లు, బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు.ఆక్రమణలు, తప్పుడు పర్మిషన్లు ఇచ్చిందే కాంగ్రెసోళ్లు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "మీ మంత్రులు, మీ అన్న ఇళ్లు కూల్చేసి సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీ నిరూపించుకోవాలి. హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ న్యాయ పరంగా అండగా ఉంటుంది. బాధితులు తెలంగాణ భవన్ కు రావొచ్చు. మీ ఇబ్బందులు చెప్పొచ్చు. పార్టీ తరపున ఉన్న లీగల్ టీమ్ మీకోసం పోరాడుతుంది. హైడ్రా బాధితుల విషయంలో ప్రభుత్వానికి మానవీయ కోణం ఉండాలి" అని కేటీఆర్ అన్నారు.హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించిన ఎస్టీపీలను బుధవారం కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన? హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరాన్ని పూర్తి మురుగునీటి రహిత నగరంగా మార్చే ప్రయత్నం చేశామని చెప్పుకొచ్చారు. ఇవాళ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ ఎస్టీపీని తమ పార్టీ బృందం సందర్శించిందని తెలిపారు. ఎస్టీపీల సందర్శనల్లో ఇది మొదటి అడుగు మాత్రమే అన్న ఆయన? మిగిలిన ఎస్టీపీలను కూడా సందర్శిస్తామని ప్రకటించారు"వందశాతం మురుగునీటిని శుద్ధి చేసిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని మ ప్రభుత్వ లక్ష్యంగా ఉండే. ఈ శుద్ధి చేసిన పూర్తి స్వచ్ఛమైన నీరు మూసీ నదిలోకి పోతుంది. హైదరాబాద్ నగరంలోని 94 శాతం స్వచ్ఛమైన నీరు మూసికి వెళ్తున్నప్పుడు మూసి నీటిని శుద్ధి చేయాల్సిన అవసరం ఏముంది..? వంద శాతం మురుగునీటి శుద్ధి జరిగిన తర్వాత మూసి ప్రాజెక్టు కోసం లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమున్నది.. ? ఈ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రులు, ప్రభుత్వం రూ. 50 వేల కోట్లు, రూ. 70,000 కోట్లు, రూ. 1,50,000 కోట్లు అంటూ పూటకు ఒక మాట మాట్లాడుతున్నారు. అందుకే ఈ మూసీ నది ప్రక్షాళనపైన అనేక అవినీతి తాలూకు అనుమానాలు వస్తున్నాయి" అని కేటీఆర్ విమర్శలు చెప్పారు."హైదరాబాద్ నగరంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేం అని ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతున్నారు. అదే నిజమైతే మూసీ నది నుంచి తొలగించే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎట్లా ఇస్తామన్నారు..? మేము హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం భారీగా భూమిని సేకరించి సిద్ధంగా ఉంచితే అది రద్దు అంటూ పూటకో మాట మాట్లాడుతున్నారు. గతంలో మా ప్రభుత్వం చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి" అంటూ ప్రభుత్వానికి హితవు పలికారు.త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఒక కార్యచరణ ప్రకటిస్తామని కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ పేదల ఇల్లు కూలకొట్టినా.. హైదరాబాద్ నగరంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొన్న హైడ్రా వాళ్ళు ఇల్లు కూలకొట్టినప్పుడు చిన్న పాప వేదశ్రీ మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరిని కదిలించాయని గుర్తు చేశారు.

# జేఎల్ తుది ఫలితాలు విడుదల చేయండి

**- టీజీపీఎస్సీ చైర్మెన్‌తో మాట్లాడండి : పొంగులేటి, వేం నరేందర్‌రెడ్డికి అభ్యర్థుల వినతి**



హైదరాబాద్: రాష్ట్రంలో జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఫలితాలు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహాదారులు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో అభ్యర్థులు కలిసి వినతిపత్రాలను అందజేశారు.

1,392 జేఎల్ పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఫలితాల విడుదల ఆలస్యం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డితో మాట్లాడి తొందరగా విడుదల అయ్యేటట్టుగా చొరవ తీసుకోవాలని కోరారు. చాలా ఏండ్లుగా జేఎల్ పోస్టుల నియామకాల్లేక ఉన్నత విద్యారంగం నిర్వీర్యం అయిపోయే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. ప్రభుత్వ ఉన్నత విద్యారంగం బలోపేతం కావాలంటే 1,392 జేఎల్ పోస్టుల నియామకాలను త్వరగా పూర్తి చేయాలని వివరించారు. టీజీపీఎస్సీ చైర్మెన్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫలితాలు తొందరలో విడుదలయ్యేలాగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఇంటర్ విద్యాశాఖ ద్వారా నియామక పత్రాలను ఇప్పిస్తామన్నారని వివరించారు. 2022 డిసెంబర్‌లో 1,392 జేఎల్ పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దసరాలోపు తుది జాబితాను విడుదల చేసి నియామక పత్రాలను ఇవ్వాలని అభ్యర్థులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఎల్ అభ్యర్థులు లింగనాయక్, వేణురావు, కాంతయ్య, సుమన్, మక్సూద్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ చెరువు సర్వేకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న స్థానికులు



ఆదిలాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా కూల్చివేతలపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇలాంటి తరహా కూల్చివేతలకు పలు జిల్లాల్లో అధికారులు శ్రీకారం చుట్టారు. ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేతలకు పాల్పడుతున్నారు. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని గుర్తించడానికి మున్సిపల్, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకున్నారు. సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. నంబర్లు వేయవద్దంటూ అధికారులను నిలదీశారు. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ నివసిస్తున్న తమను ఆక్రమణల పేరుతో ఆగం చేయొద్దని అధికారులను అడ్డుకున్నారు. స్థానికుల ఆందోళనతో చేసేదిమిలేక మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది వెనుదిరిగారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు హైదరాబాద్ నగరంలోని మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగుతున్నది. ఆపరేషన్ మూసీ పేరుతో తమ ఇండ్లకు మార్కింగ్ చేయడంపై నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్వే చేయడానికి వస్తున్న అధికారులను అడ్డుకుంటున్నారు. మూసీ సుందరీకరణకోసం తమ బతుకులను ఛిద్రం చేస్తున్నారంటూ మండిపడితున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనబాటపట్టారు.

# హాస్టళ్ల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

### – బీసీ గురుకులాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం



హైదరాబాద్: గురుకులాలు, బీసీ హాస్టళ్ల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యా బోధన అందించి విద్యార్థుల్లో వ్యక్తిగత నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించాలనీ, అధికారులెవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. విద్యార్థుల స్టడీ సమయం, అల్పాహారం, భోజన సమయాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలు , విద్యార్థుల సిలబస్ ,ప్రాక్టికల్స్ , గేమ్స్ తదితర వాటిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షలు చేయటంతో పాటు నివేదికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వచ్చేనెల ఒకటిన గురుకుల జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు , ఆర్సీవో ,డీసీవోలతో పాటు అన్ని కార్పొరేషన్ ఎండీ లు , ఉన్నతాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆ సందర్భంగా గురుకులాల్లో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేయనున్నారు .అక్కడ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం అక్టోబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్సీవో, డీసీవోలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు , రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సక్రమంగా క్రీడా , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు వేయాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పలు కంపెనీలు సీఎస్ఆర్ ఫండ్స్ కింద ఐటిఐ ,పాల్ టెక్నిక్‌లలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాయనీ, గురుకులల్లో కూడా విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగుపర్చడానికి వారి సహకారం తీసుకుని మెరుగైన శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని గురుకుల పాఠశాలల్లో రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలనీ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి విద్యార్థి దశ నుంచే అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన గతంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ,మౌలిక సదుపాయాలు అమలుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి , గురుకులాల సెక్రటరీ సైదులు , బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు , ఎంబీసీ కార్పొరేషన్ ఎమ్‌డీ అలోక్ , జాయింట్ డైరెక్టర్ సంధ్య , కార్పొరేషన్ ఎమ్‌డీలు చంద్రశేఖర్ , ఇందిరా , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యధికంగా అమ్ముడుపోయే బీపీ, షుగర్, పారాసిటమాల్ మందుల్లో నాణ్యతా లోపాలు

### కేంద్ర ఔషధ రంగ నియంత్రణ మండలి జరిపిన తనిఖీల్లో వెలుగు చూసిన నిజాలు

హైదరాబాద్: మార్కెట్లో అత్యధికంగా అమ్ముడుపోయే బీపీ, షుగర్, పారాసిటమాల్ మందుల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్టు తాజాగా బయటపడింది. కేంద్ర ఔషధ రంగ నియంత్రణ మండలి (అఆఊఅూ) ఇటీవల పలు చోట్ల జరిపిన తనిఖీల్లో ఈ లోపాలు వెలుగు చూశాయి. పారాసిటమాల్– 500 ఎమ్‌జీ, పాన్–డీ, కాల్షియం సప్లిమెంట్లు వంటి పలు ఔషధాల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించినట్టు అధికారులు గుర్తించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు ఈ తనిఖీలు నిర్వహించారు. ఆ ఫలితాలతో ఓ జాబితా రూపొందించారు. నాణ్యతా ప్రమాణాలు లోపించిన ఔషధాల్లో విటమిన్ బీ కాంప్లెక్స్, విటమిన్ సీ సాఫ్ట్ జెల్స్, షెల్‌కాల్ (విటమిన్ సీ, డీ3), దయాబెటిక్ ఔషధం గ్లిమిపిరైడ్, బీపీ ఔషధం టెల్మిసార్టాన్ కూడా ఉన్నాయి. మొత్తం 53 ఔషధాల్లో నాణ్యత లోపం కనిపించినట్టు తేలింది.నాణ్యతా లోపాలు ఉన్న ఈ ఔషధాలను ఆల్కెమ్ లేబొరేటరీస్, హిందుస్థాన్ యాంటీబయాటిక్స్, హెటిరో డ్రగ్స్, కర్నాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాసిటుకల్స్ లిమిటెడ్, ప్యూర్ అండ్ క్యూర్ హెల్త్‌కేర్, మెగ్ లైఫ్‌సైన్సెస్ వంటి ప్రముఖ సంస్థలు కూడా ఉన్నట్టు కేంద్ర ఔషధ రంగ నియంత్రణ మండలి పేర్కొంది. ఈ ఔషధాల్లోనూ నాణ్యతా లోపాలు కూడా బయటపడటంతో మరింత అప్రమత్త, తనిఖీలు అవసరమన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఔషధ రంగ నియంత్రణ సంస్థ పేర్కొన్న వివరాల ప్రకారం, మెట్రోనిడాజోల్‌ను ప్రభుత్వం రంగ సంస్థ హిందుస్థాన్ యాంటీబయాటిక్ లిమిటెడ్ తయారు చేసింది. షెల్‌కాల్‌ను ప్యూర్ అండ్ క్యూర్ హెల్త్‌కేర్ సంస్థ సిద్ధం చేసింది. ఆల్కెమ్ సంస్థ రూపొందించిన క్లావామ్, పాన్ డీల్లో లోపాలు ఎక్కువగా ఉన్నట్టు కూడా పరీక్షల్లో వెల్లడైంది. తీవ్ర ఇన్ఫెక్షన్ల బారిన పడ్డ చిన్నారులకు ఇచ్చే సీపోడెమ్ ఎక్స్‌పీ 50 డ్రై సస్పెన్షన్ లో లోపాలు ఉన్నట్టు తేలింది. ఈ ఔషధాన్ని హెటిరో సంస్థ ఉత్పత్తి చేస్తోంది. కర్నాటక యాంటీబయాటిక్స్ ఉత్పత్తి చేసిన పారాసిటమాల్‌లో కూడా క్వాలిటీ సంబంధిత సమస్యలు ఉన్నట్టు బయటపడింది.

# సిరిసిల్లో మళ్లీ ఆత్మహత్యల పరంపర

### బతుకమ్మ చీరలు లేవా...

కరీంనగర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరోసారి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లో మళ్లీ ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందంటూ ఆయన మండిపడ్డారు. తాజాగా సిరిసిల్లలో కేటీఆర్ పర్యటించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై పలు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీలో రాష్ట్రంలో నేతన్నల ఆత్మహత్యలు కొనసాగాయని, అయితే, రాష్ట్రం విడిపోయిన తరువాత బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినంక నేతన్నలను కాపాడుకోగలిగామన్నారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నేతన్నలను పట్టించుకోవడంలేదన్నారు. తమ హయాంలో నేతన్నలు సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. సిరిసిల్ల నేతన్నలకు రూ. 3,312 కోట్ల ఆర్డర్లు ఇచ్చామన్నారు. అంతేకాదు వారికి మేలు చేసే విధంగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టినట్లు కేటీఆర్ చెప్పారు. దీంతో నేతన్నల ఆత్మహత్యలు తగ్గించగలిగామన్నారు.ప్రజలకు కేసీఆర్ కిట్లు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకను మా హయంలో అందజేశాం. నేతన్నలతో చీరలు నేయించి దసరాకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశాం. సిరిసిల్లను మరో తిరుప్పూరు చేసేందుకు ఎంతగానో కృషి చేశాం. కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లను నిలిపివేసింది. బతుకమ్మ చీరల్లో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది. దీనిపై విచారణ చేపట్టాలంటూ అసెంబ్లీ సాక్షిగా డిమాండ్ చేశాం. సిరిసిల్ల నేతన్నల తరఫున పోరాటం చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మా పోరాటానికి నేతన్నలు కూడా సహకరించేందుకు రెడీ అవుతున్నారు’ అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చినంక బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. ప్రతి దసరా పండుగకు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రస్తుత సర్కారు దసరా పండుగకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నదా లేదా అంటూ రాష్ట్రంలో చర్చ కొనసాగుతుంది. ఇందుకు సంబంధించి పలు వార్తా కథనాలు కూడా వస్తున్నాయి. బతుకమ్మ చీరల పంపిణీకి బదులు నేరుగా మహిళల అకౌంట్లోకి డబ్బులు పంపిణీ చేయాలనే యోచనలో ఉన్నదని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నదంటూ ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. ఈ క్రమంలో కేటీఆర్ బతుకమ్మ చీరలపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆ ఆర్డర్లను రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సిల్ చేసిందంటూ ఆయన పేర్కొనడంతో సంచలనంగా మారింది.

# ఇంకా నీళ్లల్లోనే ‘వట్టెం’ మోటార్లు

- – ఆ వైపు వెళ్లకుండానే వెనుదిరిగిన మంత్రులు
- – తొమ్మిదేండ్లయినా పూర్తికాని పనులు
- – సాగు,తాగునీటికి తప్పని కష్టాలు
- – 22 రోజులు కావస్తున్నా.. వెలికితీయని వైనం



మహబూబ్‌నగర్: పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వట్టెం పంపుహౌజ్ నీటిలో మునిగి దాదాపు నెల రోజులు కావస్తున్నా.. నేటికీ మునిగిన మోటార్లను వెలికి తీయలేదు. ఇక్కడ మొత్తం 10 మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా నాలుగు బిగించారు. మరో మోటారు నిర్మాణ దశలో ఉండగానే ఈనెల ఒకటిన కురిసిన భారీ వర్షానికి రింగ్‌బాండ్ తెగి నీరంతా టన్నెల్‌లోకి చేరింది. దీంతో ప్రాజెక్టు పనులు ఆలస్యం అవుతున్నాయి. జరిగిన నష్టాన్ని పరిశీలించి పనులు పూర్తి చేయించడా నికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు నీట మునిగిన మోటార్ల వైపు రాకుండానే వెళ్లిపోయారు. ఇప్పటికే మూడేండ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టు పనులు ఆగుతూ.. సాగుతూ జరుగుతున్న తరుణంలో మోటార్లు వరదలో మునగడంతో మరింత ఆలస్యం జరిగే అవకాశం ఉంది. మరోవైపు సాగునీరందక.. భూములు కోల్పోయిన వారు ఉపాధి లేక హైదరాబాద్ వంటి నగరాలకు వలస పోతున్నారు. నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి సమీపంలో పాలమూరు –రంగారెడ్డి టన్నెల్ నిర్మాణ దశలో ఉంది. టన్నెల్ పైభాగాన ఉన్న గొలుసుకట్టు చెరువుల్లో అధిక వర్షాలకు భారీగా వరద చేరింది. ఈ తాకిడికి రింగ్‌బాండ్ తెగి సర్జిపుల్ ద్వారా పంపు హౌజ్‌లోకి నీళ్లు వచ్చాయి. నెల రోజులు కావస్తున్నా డీవాటరింగ్ కావడం లేదు. ప్రాజెక్టుల పరిశీలనకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు మునిగిన మోటార్ల వైపు వెళ్లకుండానే పర్యటన ముగించారు. ఈ ప్రాజెక్టును 2016 జూన్‌లో రూ.32500 కోట్లతో మొదలు పెట్టారు. మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణం దెబ్బతింటుందని గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయడంతో పనులు మందగించాయి.

ఆ తర్వాత తాగునీటి పేరుతో అనుమతులు తెచ్చుకున్నారు. జూరాల, రాజోళీ ప్రాజెక్టుల ద్వారా 2 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరందుతోంది. అందుకే పాలమూరు–రంగారెడ్డి ద్వారా రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, నల్లగొండ జిల్లాల్లో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందివ్వాలని లక్ష్యం నిర్ణయించారు. 61.67 కి.మీటర్ల సొరంగం, 915.47 కిలోమీటర్ల కాల్వలు తవ్వాల్సి ఉంది. తాగునీటి కోసం 7.15 టీఎంసీలు, పరిశ్రమలకు 3 టీఎంసీలు, సాగునీటి కోసం 75 టీఎంసీలు ఇవ్వాల్సి ఉంది. 1200 గ్రామాలకు తాగునీరు కూడా ఇవ్వాల్సి ఉంది. నీటిని తోడటానికి 31 మోటార్లు 145 మెగావాట్లు, 3 మోటార్లు 75 మెగావాట్లవి బిగించాల్సి ఉంది. బడ్జెట్ లేక పనులు నత్తను తలపిస్తు న్నాయి. తాజాగా మోటార్లు మునగడంతో ప్రాజెక్టు పనులు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# జైళ్లలో మగ్గుతున్న వారిలో 75 శాతం విచారణ ఖైదీలే..!

### 130 ఏళ్ల నాటి చట్టాలను రద్దు చేసిన ఘనత మోదీదే..

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్




హైదరాబాద్: జైళ్లలోని లోపాలను తొలగించి నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టం అమలు,మోదీ, అమిత్ షా ఆధ్వర్యంలో జైలు పరిపాలనలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్రా జస్తాన్ జైపూర్ లో జైళ్లశాఖ మహిళా అధికారుల జాతీయ సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి

దేశవ్యాప్తంగా జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75 శాతం మంది విచారణ ఖైదీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు న్యాయ సేవలు అందించడంతోపాటు జరిమానాల చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించే విషయంలో ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. . రాజస్తాన్ జైపూర్ లో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్, డెవలప్‌మెంట్ బిపి ఆర్ డి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ల పరిపాలనలో మహిళా అధికారులు, 4వ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రసంగించారు. ఏమన్నారంటే.

130 ఏళ్ల నాటి జైలు చట్టాలను రద్దు చేసి ఆదర్శ కారాగార, సంస్కరణ సేవా చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా లదే. నేరస్తులను నిర్బంధించడం, ఆంక్షలు విధించడానికే 1894 నాటి జైలు చట్టాలు పరిమితమయ్యాయి. ఖైదీలలో మార్పు తీసుకొచ్చి పునరావాసం కల్పించాలనే మానవతా ధృక్పథంతోనే నూతన చట్టాల అమలు చేస్తున్నాం. జైళ్లలో సంస్కరణలు, పరిపాలన, నిర్వహణతోపాటు కొత్త చట్టాల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. జైళ్లలోని లోపాలను తొలగించి, జైలు నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి. జైళ్లలో సంస్కరణల కోసం ఆధునిక సాంకేతికను వినియోగించాల్సిన అవసరం ఉంది. ఖైదీలపై నిఘా, పాలనలో పారదర్శకత కోసం బయోమెట్రిక్ సిస్టమ్, సీసీటీవీ వ్యవస్థ, ఆర్ఎఫ్ఐడి వంటి సాంకేతికతలు, వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాలను అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారింది. జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75 శాతం మంది విచారణ ఖైదీలే. భారతీయ నూతన న్యాయ, సాంకేతిక చట్టం ద్వారా ఖైదీలకు తగిన సహాయం అందించాల్సిన అవసరం ఉంది. మహిళా ఖైదీ ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆహారం, నివాసం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. జైలు సిబ్బంది మానవతా కోణంలో ఆలోచించి ఖైదీల్లో మార్పు తేవాలి. పునరావాసంలో సహాయపడాల్సిన అవసరం ఉంది. జైళ్ల భద్రత మెరుగుపర్చడం, ఆధునిక సాంకేతికను ఉపయోగించి ఖైదీల పునరావాసం లో సహాయపడేందుకు రూ.950 కోట్లతో ప్రణాళికను రూపొందించాం. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జరిమానాలు చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించేందుకు ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నం. జైళ్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. కష్టతరమైన జైళ్లలో మహిళా అధికారులు ధైర్యంగా విధులు నిర్వహిస్తుండటం అభినందనీయం.ఖైదీల్లో మార్పు తెచ్చేందుకు జైలు అధికారులు మరింతగా శ్రేష్టమైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. కొత్త క్రిమినల్ చట్టాల అమలులో భాగంగా పోలీసులు, జైళ్లు, ప్రాసిక్యూటర్లు, న్యాయ అధికారుల, ఫోరెన్సిక్ నిపుణుల సామర్థ్యాన్ని పెంపొందించడంలో నేర న్యాయ వ్యవస్థ బీపీఆర్ డి, అసాధారణ పాత్ర పోషిస్తుంది. కొత్త క్రిమినల్ చట్టాలకు సంబంధించి ఇప్పటివరకు 325 కోర్సులను అందించిన బీపీఆర్ డీ సంస్థ ఇప్పటి వరకు నేరుగా 4476 మంది జైలు సిబ్బందికి శిక్షణనిచ్చింది. దేశంలో 23, 772 మంది మహిళా ఖైదీలకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణనివ్వడంవల్ల జైలు జీవితం తరువాత ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయి.

# రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని..

### దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

జగిత్యాల: మేక్ ఇన్ ఇండియా పేరుతో బీజేపీ అన్ని కాంట్రాక్టులను ఆదానికి ఇస్తోందని ఇజ్రాయిల్ తయారు చేసిన ఆయుధాలకు, డ్రోన్లకు అదాని స్టిక్కర్లు అంటించి మేక్ ఇన్ ఇండియా అని అంటున్నారని చేసిన ఆరోపణల్లో నిజం లేదని బీజేపీ ప్రభుత్వంలో దేశం ఎదుగుతుంటే రాహుల్ జీర్ణించుకోలేకే చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.పుట్టిన దేశాన్ని విమర్శించడం అంటే కన్నతల్లిని శంకించడమేనని రాహుల్ గాంధీ విమర్శలు చూస్తుంటే సోనియా గాంధీని విమర్శించడం లాంటి దేనని సత్యమ్ అన్నారు.రాహుల్ కు భారతదేశం మీద ఏనాడు ప్రేమ లేదని అందుకే తను ఏరోజు విదేశీ గడ్డపై అడుగుపెట్టిన అక్కడ తను పుట్టిన గడ్డను విమర్శిస్తూ ఉంటాడని సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు రాహుల్ వ్యాఖ్యలను సమర్తిస్తారని అందుకే కాంగ్రెస్ అంటేనే అది దేశద్రోహపు పార్టీ అని తనకు తానే ముద్ర వేసుకుందని అన్నారు. ఇటీవలే జరిపిన విదేశీ పర్యటనలో భారతదేశంలో హింస, విద్వేషం ఎక్కువ అని, గత పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశంలో ఎన్నికల కమిషన్ జవాబుదారితనంగా ఎన్నికలు నిర్వహించలేదని ఆరోపించి భారతదేశం పరువు తీశారని ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే అనుకూలంగా ఎన్నికలు జరిగాయని భావించేవారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఆదానీలు, అంబానీలు 2014 కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాకే వారు పారిశ్రామిక వేత్తలుగా అవతారం ఎత్తలేదని వారు ఇవాళ ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలు కావడానికి కారణం కాంగ్రెస్సే అని అన్నారు. గతంలో కూడా భారత సైనికుల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని కాంగ్రెస్ భావి భారత ప్రధానిగా ఊహించుకోవడం సిగ్గుచేటని సత్యమ్ విమర్శించారు...

# యాదాద్రి లడ్డూ నాణ్యతకు జాతీయ గుర్తింపు పత్రం

యాదాద్రి: తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనం సింహస్వామి దేవాలయంలో.. ప్రసాదం కోసం భక్తులు, ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తుంటారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో లడ్డు తయారీ ప్రసాదాల తయారీలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి దేవాలయం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు లడ్డు ప్రసాదాలకు కొనుగోలు చేస్తుంటారు. భక్తుల నమ్మకం విశ్వాసాలకు తగ్గట్టే లడ్డు అనితలో ఎలాంటి లోపం లేకుండా నిపుణులు సూచించిన విధంగా దినుసులను వాడుతూ ప్రసాదాల తయారు చేస్తుంటారు. ప్రస్తుతం ప్రతీ రోజూ 100 గ్రాముల లడ్డులను 25,000 నుంచి 28 వేల వరకు చేస్తున్నారు. శని ఆదివారాల్లో వాటి సంఖ్య రెట్టింపుగా ఉంటుంది.లడ్డు తయారీకి మదర్ డైరీ నుంచి కేజీ నెయ్యి 6009 రూపాయలకు తీసుకుంటున్నారు. వెంటనే ఆ నెయ్యిని టెస్టింగ్ చేసి ధ్రువీకరణ పత్రాన్ని సైతం డైరీ నిర్వాహకులు పంపిస్తుంటారు. మదర్ డైరీ ద్వారా వచ్చిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవడానికి రాండెంగా నాచారంలోని ప్రభుత్వ ల్యాబ్ కు యాదాద్రి దేవాలయ అధికారులు పంపుతుంటారు.

# రమణారెడ్డి... సొంత మ్యానిఫెస్టో తో ఇబ్బందులు

నిజామాబాద్: ఆ నేత గెలుపు గత ఎన్నికల్లో సంచలనం. ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను ఓడించి.. రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ మేనిఫెస్టోతో సంబంధం లేకుండా సొంత స్కీమ్స్ ప్రకటించేశారా ఎమ్మెల్యే. 150 కోట్లు ఖర్చయినా సరే సొంత ఆస్తుల్ని అమ్మి అయినా.. నియోజకవర్గాన్ని నందనవనం చేస్తానని చెప్పారు. మరి, హామీలు అమలు చేశారా? ఆ దిశగా అడుగులు పడ్డాయా? త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యే ఓన్ మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు అస్త్రంగా మారనుందా?

బీజేపీ నేత, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి. గత ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను ఓడించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీచేసి ఓడిపోయారు రమణారెడ్డి. కానీ గత ఎన్నికల్లో మాత్రం ఇద్దరు ఉద్దండులను కాదని కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆయనకు తొలిసారి అవకాశం ఇచ్చారు. కాటిపల్లిని ఎమ్మెల్యేగా గెలిపించడం వెనుక.. ఓ కారణం ఉందంటున్నారట నియోజకవర్గ ప్రజలు. ఎన్నికల వేళ ఏ ఎమ్మెల్యే అభ్యర్థి చేయని సాహసం చేశారట రమణారెడ్డి. నన్ను చూసి ఓటెయ్యండి, నా పథకాల్ని చూడండి అంటూ 150 కోట్లతో సొంత మ్యానిఫెస్టో ప్రకటించారట. ఎన్నికల్లో ఓడినా, గెలిచినా 150 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారట. ప్రజలు సైతం ఆయన మాటలను నమ్మి గెలిపించారు. అయితే ఇప్పుడు 6 నెలల్లో హామీలను అమలు చేస్తానన్న ఎమ్మెల్యే.. 9 నెలలు గడిచిన ఏమి పట్టనట్టు సైలెంట్ గా ఉండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ.. ఇప్పుడేమయ్యాయని ప్రశ్నలు సైతం వస్తున్నాయి. నియోజకవర్గం మొత్తం ఉచిత కార్పొరేట్ విద్య, వైద్యం.. ఉచిత శిక్షణ కేంద్రాలు, రైతులకు కల్లాల నిర్మాణం, క్రీడా ప్రాంగణాలు.. జనరల్ ఆసుపత్రులను నిర్మిస్తానని ఎన్నికల హామీలు ఇచ్చారట కాటిపల్లి. 150 కోట్ల రూపాయల సొంత నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారట. తీరా ఇప్పుడు గడిచి ఇన్ని నెలలు అవుతుండడంతో.. ఇంత కాలం ఓపిక పట్టిన ప్రజలు.. ఇప్పుడు ఆ హామీలు సంగతేంటని ప్రశ్నించడానికి రెడీ అవుతున్నారని టాక్ నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో సొంత పార్టీ క్యాడర్ సైతం.. కాటిపల్లి ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యమేనా అని చర్చించుకుంటున్నారట. నాడు ప్రభుత్వాలు చేసేదేంటి నన్ను గెలిపించండి.. అన్ని నేను చేసి చూపిస్తానన్న ఎమ్మెల్యే.. ఇప్పుడు మిన్నకుండడం పట్ల బీజేపీ నేతలు సైతం అయోమయంలో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో.. 150 కోట్ల మ్యానిఫెస్టోపై ప్రజల నిలదీస్తే ఏం సమాధానం చెప్పాలని తర్జనభర్జన పడుతున్నారట. గత అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి సొంత మ్యానిఫెస్టో బుక్ లెట్ ను విడుదల చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అదే బుక్ లెట్ తో ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం అందుతోంది. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రభుత్వం పై కాటిపల్లి విమర్శలు చేస్తే.. సెల్ఫ్ మ్యానిఫెస్టోను అంశంపై ప్రశ్నలు సంధించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఆస్తులు అమ్మైనా మ్యానిఫెస్టోను అమలు చేస్తామని చెప్పి.. ఇప్పుడు ఏం చేశారని అధికార పక్షం సైతం నిలదీస్తారని మౌనం వహిస్తున్నారట. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలను వేదికగా చేసుకుని బీజేపీని నిలదీయాలని.. కాంగ్రెస్ నేతలతో పాటు ప్రజలు సైతం సమాయత్తం అవుతున్నారని నియోజకవర్గం వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తోంది. ఎమ్మెల్యే కాటిపల్లిని ప్రశ్నించేందుకు రైతులు, విద్యార్థులు, యువత, ప్రజలు సిద్ధమవుతున్నారట. దీనిపై కాటిపల్లి, బీజేపీ నేతలు ఏం సమాధానం చెబుతారో అనేది సస్పెన్స్ గా మారింది. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి చేసిన కామెంట్లతో కామారెడ్డి ప్రజలు అవాక్కవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అసలు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అనిపిస్తుందని .. రమణారెడ్డి వైరాగ్యంతో మాట్లాడడం పట్ల ప్రజలు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తారని నమ్మి.. ఎమ్మెల్యే పదవి కట్టబెడితే ఇలా మాట్లాడడం ఏంటని షాక్ అవుతున్నారట. మొత్తానికి సెల్ఫ్ మ్యానిఫెస్టోతో గ్రాండ్ విక్టరీ కొట్టిన కాటిపల్లి.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తారా ? ఎమ్మెల్యే మౌనం రానున్న ఎన్నికల్లో బీజేపీకి కష్టాలు తెచ్చిపెడుతుందా ? ఎమ్మెల్యే వ్యవహార శైలిపై ప్రజలు భగ్గుమనే టైం దగ్గర పడిందా అనే ప్రశ్నలు ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

# ఆత్మహత్య చేసుకున్న మహాలక్ష్మి నిందితుడు

బెంగళూరు: బెంగళూరు వయాలీ కావల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన నేపాలీ మహిళ మహాలక్ష్మి కేసులో నిందితుడుగా అనుమానిస్తున్న వ్యక్తి ఆత్మహత్యకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ కేసులో మూడో వ్యక్తి కోసం గాలిస్తున్న పోలీసులకు నిందితుడు ఒడిషాలో చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు సమాచారం అందింది. బెంగళూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన మహాలక్ష్మి కేసులో ప్రధాన నిందితుడుగా పోలీసులు అనుమానిస్తున్న వ్యక్తి పేరు ముక్తి రంజన్ రాయ్. ఇతడి కోసం వెస్ట్ బెంగాల్, ఒడిశా సహా ఈశాన్య రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో అతడు ఒడిశాలోని భద్రక్ జిల్లాలో ఓ చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. నేపాలీ వివాహిత మహాలక్ష్మితో సన్నిహితంగా ఉన్న వారిలో ఇతడ్నే మొదటి నుంచి పోలీసులు నిందితుడిగా అనుమానిస్తున్నారు. ముక్తి రంజన్ సడోమా సూకిస్టిక్ అనే వ్యాధితో రగిలి పోయేవాడని పోలీసుల విచారణలో తేలింది. 2019లో మహాలక్ష్మి భర్త హేమంత్ దాస్‌తో కలిసి బతుకుదెరువు కోసం బెంగళూరు వచ్చింది. హేమంత్‌దాస్ ఓ సెల్‌ఫోన్ షాప్‌లో పనికి కుదరగా, మహాలక్ష్మి ఓ మాల్‌లో పనిచేస్తూ ఉండేది. వీరికి ఒక బిడ్డ కూడా పుట్టింది. 2023 వరకు కలిసి ఉన్న వీళ్లు, మహాలక్ష్మి ఉత్తరాఖండ్‌కు చెందిన హెయిర్ డ్రెస్సర్ అష్రాఫ్‌తో సన్నిహితంగా మెలగడంతో హేమంత్ దూరం అయ్యాడు. బిడ్డను ఆర్నెళ్ల క్రితం భర్త దగ్గరే వదిలి మహాలక్ష్మి ఒంటరిగా ఉంటోంది. కొద్ది రోజుల క్రితం మహాలక్ష్మి నివసించే నేలమంగల్ ఫ్లాట్ గదిలో నుంచి దుర్వాసన వస్తుండడంతో పోలీసులు వచ్చి గది తలుపులు తెరవగా హత్యోదంతం వెలుగు చూసింది. ప్రధాన నిందితుడు ముక్తిరంజన్ రాయ్ మహాలక్ష్మిని చంపిన తర్వాత ఆమెను 40 భాగాలుగా నరికి ఫ్రిడ్జ్‌లో ఉంచి పారిపోయాడు. మహాలక్ష్మిని హత్యచేసింది తానేనని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. పోలీసులు సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతని డైరీలో డెత్ నోట్ రాసి ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 3న మహాలక్ష్మి ఇంటికి వెళ్లి, ఆమెను హత్య చేసినట్లు నిందితుడు తన డైరీలో రాశాడు. అందులో ఏముందంటే..'ఆమె ప్రవర్తనతో నేను చాలా విసిగిపోయాను. ఇదే విషయమై ఆమెతో గొడవపడగా, మహాలక్ష్మి నాపై దాడి చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన నేను క్షణికావేశంలో ఆమెను హత్య చేశాను. ఆమెను చంపిన తర్వాత, నేను ఆమె శరీరాన్ని 59 ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచాను. ఆమె ప్రవర్తనతో విసిగిపోయే ఈ పని చేశాను' అని డైరీలో పేర్కొన్నాడు. హంతకుడు ముక్తిరంజన్ రాయ్ నివాసంలో సూసైడ్ నోటు దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశాలోని భద్రక్ జిల్లాలోని ఓ గ్రామంలో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ముక్తిరంజన్ బుధవారం పాండి గ్రామానికి వచ్చి తన ఇంట్లో కొంత సమయం ఉండి, ఆ తర్వాత ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరిన అతడు గ్రామంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి సంచలనం సృష్టించిన ఈ హత్య ఘటన తర్వాత ముక్తిరంజన్ అదృశ్యమయ్యాడు. అతడి కోసం కర్ణాటక పోలీసులు నాలుగు బృందాలను ఒడిశాకు పంపారు. అయితే అతడు సెప్టెంబర్ 1 నుంచే మాల్‌కు రావడం మానేశాడు. మహాలక్ష్మి కూడా సెప్టెంబర్ 1 తర్వాత అదృశ్యమైంది. దీంతో ఆమెను సెప్టెంబర్ 2 లేదా సెప్టెంబర్ 3న మహాలక్ష్మిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోజులుగా మహాలక్ష్మి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో ఇరుగుపొరుగు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో గత శనివారం ఈ హతోదంతం వెలుగులోకి వచ్చింది. మహాలక్ష్మి తల్లి, సోదరి శనివారం ఆమె ఇంటికి వచ్చి చూడగా భయానక దృశ్యం వారికి కనిపించింది. మహాలక్ష్మిని హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. ఫ్రిజ్ వద్ద సూట్‌కేస్ కూడా దొరికింది. మహాలక్ష్మిని హత్య చేసేందుకు వినియోగించిన కత్తిలాంటి పదునైన ఆయుధం అందులో లభ్యమైంది. దీనితోనే ఆమె మృతదేహాన్ని ముక్కలు చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. త్రిపురకు చెందిన మహాలక్ష్మి అక్కడి ఓ బట్టల మాల్‌లో పనిచేసింది. ఐదు నెలలుగా నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఆమెకు వివాహమై ఒక బిడ్డ కూడా ఉంది. అయితే భర్తతో విడిపోయి అక్కడ ఒంటరిగా ఉంటోంది. ఈ ఘటనలో తొలుత భర్త హేమంత్‌దాస్‌తో పాటు స్నేహితుడు అష్రఫ్‌ను అనుమానించిన పోలీసులకు ఆధారాలు లభించలేదు. మహాలక్ష్మి మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందన్న సమాచారంపై పోలీసులు విచారణ సాగించారు. ప్రధాన నిందితుడు ముక్తిరంజన్ దాస్‌గా గుర్తించి అతడి కోసం గాలింపు చేపట్టారు. ఈశాన్య రాష్ట్రాలు, వెస్ట్ బెంగాల్ సహా ఒడిషాలో అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రక్ జిల్లాలో ముక్తి రంజన్ దాస్ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం నేలమంగళంలోని ఫ్లాట్‌లోని ఫ్రిడ్జ్‌లో గుర్తించ లేని స్థితిలో మహిళ శరీర భాగాలు లభ్యమవగా.. కర్ణాటక సర్కారు ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకొని విచారణ చేపట్టింది. చివరకు ప్రధాన నిందితుడుగా అనుమానిస్తున్న ముక్తి రంజన్ రాయ్ ఆత్మహత్యతో విచారణలో అవరోధం ఏర్పడినట్లైంది. అయితే నిందితుడు ముక్తి రంజన్ రాయ్ ఆత్మహత్యకు సంబంధించి ఇంకా పోలీసులు ఏ విధమైన అధికారిక ప్రకటనా చేయలేదు.

# నార్సింగి స్టేషన్...కేరాఫ్ వీఐపీ కేసులు

హైదరాబాద్: నార్సింగి ఠాణా లవ్ బ్రేకప్ ఇష్యూలకు స్పాట్‌గా మారింది. లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ వంటి కేసులు కన్నా లవ్ షికాయతులే ఎక్కువగా నార్సింగి పోలీసులకు సవాల్ విసురుతున్నాయి. వాటిల్లో మేజర్ కేసులు సినిమా వాళ్లకు చెందినవే కావడం గమనార్హం. లేటెస్ట్‌గా హర్షసాయిపై రేప్ కేసు ఫైలయింది నార్సింగి పీఎస్‌లోనే. ఇక రీసెంట్‌గా సంచలనం రేపిన జానీ మాస్టర్ కేసును నార్సింగ్ పోలీసులే డీల్ చేస్తున్నారు. ఆ మధ్య లావణ్య–రాజ్ తరుణ్ వివాదం సినిమాను తలపించింది. ఇంకా సీరియల్‌లా కొనసాగుతూనే ఉంది. రాజ్ తరుణ్‌కు తనకు పెళ్లయిందని.. లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నామని.. మాల్వీ వల్లే తమ మధ్య గొడవలొచ్చాయని.. రాజ్ తరుణ్ తనను మోసం చేశారంటూ నార్సింగి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు లావణ్య. పరిచయం నిజమే కానీ తమకు పెళ్లి కాలేదని..అసలు మ్యారేజ్‌పై తనకు ఇంట్రెస్ట్ లేదన్నారు రాజ్ తరుణ్. అలా వాదోపవాదాలు సంచలనం రేపాయి. రీసెంట్‌గా మరోసారి కంప్లేంట్ ఇచ్చారు లావణ్య. తన బంగారం, పుస్తెల తాడు, తాళి బొట్టు, డాక్యుమెంట్లు చోరీ చేశారని ఆరోపిస్తూ రాజ్ తరుణ్, మాల్వీపై నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది లావణ్యరాజ్‌తరుణ్ ? లావణ్య కేసులో పోలీసులు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. రాజ్‌తరుణ్ తనను ప్రేమించి, మోసం చేశారని లావణ్య చేసిన ఆరోపణల్లో నిజం ఉందని పోలీసులు నిర్ధారించారు. వాళ్లిద్దరూ పదేళ్లుగా ఒకే ఇంట్లో ఉన్నట్లుగా తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. దర్యాప్తులో భాగంగా లావణ్య ఇంటి వద్ద సాక్ష్యాలు, పలు కీలక ఆధారాలు కూడా సేకరించినట్లు చార్జ్‌షీట్‌లో ప్రస్తావిం చారు. అయితే ఈ కేసులో ముందుస్తు బెయిల్ తెచ్చుకున్నాడు రాజ్ తరుణ్. జానీ మాస్టర్ తనను లైంగికంగా వేధించాడని.. తన మాట వినకపోతే ఇండస్ట్రీలో అవకాశాలు లేకుండా చేస్తానని బెదరించాడంటూ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ 40 పేజీల్లో తన ఆవేదనను..జానీమాస్టర్‌తో పరిచయం..ఔట్ డోర్ షూటింగ్‌లో లైంగిక దాడి.. వంటి అంశాలు సహా జానీ మాస్టర్ భార్య కూడా తనపై దాడి చేసిందని కంప్లైంట్ ఇచ్చారామె. ముందుగా రాయదుర్గం పీఎస్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ.. బాధితురాలు ఫిర్యాదు ప్రకారం ఆమెపై దాడి జరిగిన ప్రాంతం నార్సింగి పీఎస్ పరిధిలో ఉండడంతో కేసును అక్కడకు ట్రాన్స్‌ఫర్ చేశారు. గోవాలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు ఆయన్ని కోర్టులో ప్రవేశపెట్టడం.. 14 రోజుల రిమాండ్ పడడం తెలిసిందే. పోక్సో సహా పలు సెక్షన్ల కింద జానీ మాస్టర్‌పై కేసు ఫైల్ చేశారు నార్సింగిపోలీసులు. మరిన్ని వివరాలు రాబట్టేందుకు ఆయన్ని కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. ఇక బిగ్‌బాష్ ఫేమ్ షణ్ముఖ్ జస్వంత్ కేసు అప్పట్లో సంచలనం రేపింది. తాజా జానీ మాస్టర్, హర్షసాయి కేసుల తరహాలోనే షణ్ముఖ జస్వంత్ కంటెంట్ కూడా సేమ్ టు షేమే. ఆ కేసును డీల్ చేసింది కూడా నార్సింగి పోలీసులే. షార్ట్‌ఫిల్మ్‌లో ఛాన్స్ పేరిట షణ్ముక్, అతని సోదరుడు సంపత్ వినయ్ తనను మోసం చేశారని బాధితురాలు నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. సంపత్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మరొకర్ని మ్యారేజ్ చేసుకున్నాడని కంప్లేంట్ ఇచ్చారామె. అంతేకాదు పర్సనల్ వీడియోలను సోషల్ మీడియాలో పెడుతామని బ్లాక్ మెయిల్ చేశారన్నారు. కేసును టేకప్ చేసిన పోలీసులు విచారణ బాగంగా నానక్‌రామ్ గూడాలోని షణ్ముఖ్ ఇంటికి వెళ్లి చేస్తే గంజాయి గుట్టు బయటపడింది. ఇక మరో ప్రముఖ యూట్యూబర్ చందు సాయి కేసును కూడా నార్సింగి పోలీసులే డీల్ చేశారు. నార్సింగికి చెందిన యువతిని చందు సాయి ప్రేమ పేరుతో మోసం చేశాడనేది అభియోగం. అతనిపై అత్యాచారం, మోసం కేసు నమోదైంది. ఈ కేసులో జైలుకు వెళ్లిన చందు సాయి బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఇక ఇప్పుడు యూ ట్యూబర్ హర్ష సాయి పై అత్యాచారం కేసు ఫైలయింది కూడా నార్సింగ్ పీఎస్‌లోనే. పాన్ ఇండియా మూవీ సంగతి ఏమో కానీ రేప్, 2 కోట్ల దగా, బ్లాక్ మెయిలింగ్ ఆరోపణలతో హర్షసాయి డర్టీ పిక్చర్ నార్సింగి పీఎస్ రికార్డులకెక్కింది. అదేం చిత్రమోకానీ లా అండ్ ఆర్డర్ కేసులకన్నా ఇట్లాంటి కేసులకు నార్సింగ్ పీఎస్ కేరాఫ్‌గా మారిందనే టాక్ పీక్స్‌కు వెళ్లింది.

# రియల్ ఎస్టేట్ పై హైడ్రా ఎఫెక్ట్...

హైదరాబాద్: దరాబాదులో రియల్ ఎస్టేట్ రంగంపై హైడ్రా ప్రభావం చూపించిందని తెలుస్తోంది. దేశంలోనే 9 ప్రధాన నగరాలలో జూలై నుంచి సెప్టెంబర్ నెల మధ్య గృహాల విక్రయాలపై ప్రాప్ డిప్యూటీ అనే సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది. నివేదిక ప్రకారం హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ రంగంలో గృహాల విక్రయాలు 42% క్షీణించాయి. ఆ తర్వాత బెంగళూరు 26%, కోల్ కతా 23%, పుణె 19 %/, చెన్నై 18 %, ముంబై 17%, థానె 10% తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఎన్సీఆర్ 22%, నవీ ముంబై 4 శాతం విక్రయాలు పెరిగే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది. పై 9 నగరాలలో జూలై ? సెప్టెంబర్ నెలలో గృహాల విక్రయాలు 1,04,393 యూనిట్లుగా ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. గత ఏడాది ఇదే సమయంలో 1,26,848 యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఈ ప్రకారం 18 శాతం పతనం అయినట్టు తెలుస్తోంది. హైదరాబాద్ నగరంలో జూలై ? సెప్టెంబర్ నెలలకు సంబంధించి గృహాల విక్రయాలు 12,082 యూనిట్లుగా ఉండొచ్చని తెలుస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి 20,658 యూనిట్ల విక్రయాలు జరిగాయి. దేశంలోని అన్ని నగరాల కంటే హైదరాబాదులోనే గృహాల విక్రయాలలో క్షీణత నమోదయిందని తెలుస్తోంది. అంతకు ముందు ఏడాది హైదరాబాద్ నగరంలో దేశంలోనే ఎక్కువగా ఇళ్ల విక్రయాలు ఇక్కడనే నమోదు కావడం విశేషం. మహానగరాలను కాదని హైదరాబాదులోనే రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోయిందని.. ఇప్పుడు పరిస్థితి అందుకు విరుద్ధంగా మారిందని భారత రాష్ట్ర సమితి నాయకులు అంటున్నారు. హైడ్రా దూకుడు వల్ల హైదరాబాదులో గృహాల అమ్మకాలలో తగ్గుదల ఏర్పడిందని అంటున్నారు. " కొందరు అక్రమార్కులు చట్ట విరుద్ధమైన పనులు చేశారు. వారి వల్ల నిర్మాణరంగం పూర్తిగా కుదేలైంది. అక్రమలే అవుట్ల వల్ల అమాయకులు బలైపోయారని" రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర రంగాల అంటున్నారు.. హైడ్రా దూకుడు వల్ల చెరువుల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరూ ఇళ్లను కొనుగోలు చేయడం లేదు.. చాలా దూరం వరకు అపార్ట్మెంట్లలో ఫ్లాట్లు కొనుగోలు చేయడం లేదు. ఇండిపెండెంట్ ఇళ్లు, ఓపెన్ ప్లాట్లను కొనడానికి ఎవరూ ఆసక్తి చూపించడం లేదు.

పరిస్థితి దారుణంగా ఉందని.. కరోనా కాలంనాటి ఆందోళనలు కనిపిస్తున్నాయని రియల్ ఎస్టేడి వ్యాపారాలు అంటున్నారు. సాధారణంగా దసరా, దీపావళి సమయంలో ఇళ్ల విక్రయాలు జోరుగా ఉంటాయి.. కానీ అలాంటి సంకేతాలు ఇప్పుడు కనిపించడం లేదు.. పేరుపొందిన సంస్థల ఇళ్ల విక్రయాలు కూడా అంతంత మాత్రం గానే ఉన్నాయి. హైడ్రా దూకుడు వల్ల చాలామంది ఒకటికి 20 సార్లు ఆలోచించుకుని ఇళ్లను కొనుగోలు చేస్తున్నారని.. అందులోనూ ప్రీమియం గృహాల జోలికి వెళ్లడం లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటున్నారు. భూముల ధర కూడా దారుణంగా పతనమైందని.. శివారు ప్రాంతంలో ఒక్కో ప్లాట్ పై నికరంగా 10 లక్షల వరకు విలువ తగ్గిందని వ్యాపారులు అంటున్నారు. ప్రభుత్వం తమకు శుభవార్త చెబితేనే రియల్ ఎస్టేట్ రంగంలో కాస్త కదలిక వస్తుందని వివరిస్తున్నారు. "రేవంత్ ప్రభుత్వం హైడ్రా పేరుతో వ్యవస్థను తీసుకురావడం మంచిదే. కాకపోతే దీనివల్ల పకడ్బందీగా వ్యాపారం చేసేవారు ఇబ్బంది పడుతున్నారని" రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటున్నారు.

# వరుస ఆఫర్లు... డైలామాలో కృష్ణయ్య...

హైదరాబాద్: బీసీ పోరాటల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన కృష్ణయ్యను తెలంగాణ రాజకీయాల్లో వాడుకోవాలని రెండు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయట? కేంద్రంలో పదవి ఇస్తామని ఓ పార్టీ.. రాష్ట్రంలో చూసుకుంటామని మరో పార్టీ ఆయన వెంట పడుతున్నాయని చెబుతున్నారు..బీసీ ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య పొలిటికల్ ఫ్యూచర్‌పై తెలంగాణలో విస్తృత చర్చ జరుగుతోంది. బీసీ ఉద్యమం అంటేనే గుర్తుకొచ్చే ఆర్.కృష్ణయ్య గత పదేళ్లుగా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. తెలంగాణల్లో ప్రభావవంతమైన బీసీ నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఆర్.కృష్ణయ్య కోసం ఎప్పుడూ డోర్స్ ఓపెన్ చేసి ఉంచుతున్నాయి. ఇప్పుడు కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్.. ఆర్.కృష్ణయ్యను తమ పార్టీలో చేరమంటే తమ పార్టీలో చేరమని ఆహ్వానిస్తున్నట్లు చెబుతున్నారు. నిన్నటివరకు వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆర్.కృష్ణయ్య అకస్మాత్తుగా తన ఎంపీ పదవికి, వైసీపీకి రాజీనామా చేశారు. బీసీ ఉద్యమ నేతగా తెలంగాణలో ఆయనకు గణనీయమైన అనుచరగణం ఉండటంతో ప్రధాన పార్టీలు రెండూ కృష్ణయ్య కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. 90వ దశకం నుంచి బీసీ ఉద్యమ నేతగా తెలంగాణలో తన ముద్ర వేసిన కృష్ణయ్య? 2014లో తొలిసారిగా ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర విభజన సమయంలో బీజేపీ–టీడీపీ పొత్తుతో టీడీపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్.కృష్ణయ్య ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఆ తర్వాత టీడీపీ శాసనసభ్యుల్లో ఎక్కువ మంది అప్పటి టీఆర్ఎస్‌లో చేరినా, కృష్ణయ్య మాత్రం సింగిల్‌గానే ఉండిపోయారు. ఇక 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మిర్యాలగూడ నుంచి పోటీ చేసి ఓడిన కృష్ణయ్య, రెండేళ్ల క్రితం ఏపీ నుంచి వైసీపీ తరఫున రాజ్యసభలో అడుగు పెట్టారు. ఐతే తెలంగాణలో బలపడాలని భావిస్తున్న బీజేపీ.. ఎప్పటి నుంచో ఆర్.కృష్ణయ్యపై గురిపెట్టినట్లు చెబుతున్నారు. వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు వరుసగా రాజీనామాలు చేస్తుండటంతో కృష్ణయ్యతోనూ రాజీనామా చేయించి పార్టీలోకి తీసుకోవాలని కమలనాథులు స్కెచ్ వేసినట్లు చెబుతున్నారు. అంతేకాకుండా తమ పార్టీలోకి వస్తే జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఉరుము లేని పిడుగులా? అకస్మాత్తుగా రాజ్యసభకు రాజీనామా చేసిన కృష్ణయ్య మళ్లీ బీసీ ఉద్యమంలో పనిచేస్తానని ప్రకటించినా, ఆయనతో కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా భేటీ కావడం, సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహి తుడు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, బీసీ నేత, మాజీ ఎంపీ వీహెచ్ వంటి వారు కృష్ణయ్యను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తూ ప్రకటనలు చేయడం ఆసక్తి పెంచేస్తోంది. తాను బీసీ ఉద్యమానికే పరిమితమవ్రతానని కృష్ణయ్య చెబుతున్నా? రెండు ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు ఉండటంతో ఎటూ తేల్చుకోలేక ఆయన అలాంటి ప్రకటనలు చేస్తున్నారని అంటున్నారు. ఒక వైపు కేంద్రం, రెండో వైపు రాష్ట్రం నుంచి పదవులు ఇస్తామని చెబుతుండటంతో ఏ పదవి అయితే బాగుంటుందని ఆయన సన్నిహితులతో చర్చిస్తు న్నట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయాల్లోకి వచ్చిన పదేళ్లలో మూడు పార్టీలు మారిన ఆర్.కృష్ణయ్య ఈ సారి ఏ పార్టీలోకి వెళతారనే ఆసక్తి అందరిలో కనిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణలో బలపడాలని భావిస్తున్న కమలనాథులు జాతీయ స్థాయిలో ఎలివేషన్ ఇస్తామని చెబుతుండటంతో ఆయన అడుగులు అటువైపు వేస్తారా? లేక లోకల్ ఫీలింగ్‌తో కాంగ్రెస్‌ను ఎంచుకుంటారా? అనేది ఉత్కంఠ రేపుతోంది. మొత్తానికి పొలిటికల్ చౌరస్తాలో నిలబడిన బీసీ ఉద్యమనేత ఎంపీ పదవిని వదులుకోవడం ఒక ఎత్తైతే? ఇప్పుడు కొత్తగా చేరే పార్టీని ఎంచుకోవడం మరో ఎత్తుగా చెబుతున్నారు.

# ఆగని బుల్డోజర్ సెగలు

హైదరాబాద్: అక్రమార్కులను హడలెత్తిస్తోన్న హైడ్రా, ఇప్పుడు సూపర్ పవర్. ఇప్పటికే తెలంగాణ కేబినెట్ హైడ్రాకు చట్టబద్ధతకల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.. మిషన్ మూసీ ప్రక్షాళనలో హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా హైడ్రాలో కొత్తగా 169 సిబ్బందిని కేటాయించారు. డిప్యుటేషన్‌పై వివిధ విభాగాల్లోని సిబ్బందిని హైడ్రాకు అటాక్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఇన్‌స్పెక్టర్లు, 16 మంది ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు సహా సైంటిస్ట్, తహసీల్దార్లు, సర్వేయర్ ,ఫారెస్ట్ ఆఫీసర్‌తో హైడ్రా మరింత బలోపేతమైంది.

తిరుగులేని బాణంలా దూసుకెళ్తోన్న హైడ్రా.. ఇప్పుడు మరింత బలోపేతం అవుతుంది. చెరువులు, నాలాలపై కబ్జాల కబ్జాల తొలగింపుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాకు ఫుల్ పవర్స్ ఇచ్చారు. అయితే, ఆక్రమణలను తొలగించడం మంచిదే.. కానీ సంపన్నుల విషయంలో ఒకలా.. నిరుపేదల విషయంలా మరోలా వ్యవహరిస్తున్నారని కన్నెర్ర చేస్తున్నాయి విపక్షాలు. హైడ్రా పేరుతో హైడ్రామాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బాధితులకు బీఆర్ఎస్ అండగా వుంటుందన్నారు. అవసరమైతే బుల్డోజర్‌కు అడ్డుగా తాము నిలబడుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా లీగల్ ఎయిడ్ అందిస్తామన్నారు. హైడ్రా ముసుగులో పేదలపై దుర్మార్గపు చర్యలను ఆపాలన్నారు బీజేపీ నేత, ఎంపీ ఈటల రాజేందర్. లేదంటే ఉద్యమం తరహాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ సర్కారు తప్పుల చిట్టాను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఈటల చెప్పారు. హైడ్రా యాక్టివిటీ హద్దుల్లో ఉండాలంటున్నాయి విపక్షాలు .పర్యావరణ పరిరక్షణే లక్ష్యం.. చెరువులు, నాలాలపై కబ్జాలను తొలగించడమే మార్గం అంటూ హైడ్రాను మరింత స్ట్రెంథెన్ చేస్తోంది సర్కార్. సవాళ్లు –ప్రతిసవాళ్లతో బుల్డోజర్ పాలిటిక్స్ మరింతగా హీటెక్కుతున్నాయి.

మూసి ప్రాంతాల్లో సర్వే

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన ప్రాంతాలను రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 16 బృందాలు సర్వే చేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలో నాలుగు బృందాలు .. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 5 బృందాలు పర్యటిస్తున్నాయి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న బఫర్ జోన్‌లో సర్వే కొనసాగుతుంది. గోల్కొండ మండల పరిధిలోని ఇబ్రహీంబాగ్, ఆశ్రమ్‌నగర్‌లో కొలతలు తీసుకున్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు వాటికి మార్క్ చేస్తున్నారు. మార్క్ చేసిన నిర్మాణాలను త్వరలో కూల్చివేస్తామంటున్నారు అధికారులు. పాతబస్తీ పరిధిలోని చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఆక్రమణలను గుర్తించి కూల్చివేసే నిర్మాణాలకు మార్క్ చేస్తోన్నారు. సాయంత్రం వరకు సర్వే కొనసాగనుంది. సర్వే కోసం వచ్చిన అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగుతున్నారు. తామంతా పేదవాళ్లమని.. ఇప్పటికిప్పుడు నివాసాలు కూల్చేస్తే ఎక్కడికి వెళ్లి బతకాలని ప్రశ్నిస్తున్నారు. తమకు ప్రత్యామ్నాయం చూపేవరకు ఇళ్లను కూల్చొద్దని వేడుకుంటున్నారు.

# అమెరికా, రష్యాలకు దీటుగా ఇజ్రాయిల్

న్యూఢిల్లీ: ఇజ్రాయిల్ పేరు ప్రస్తావనకు రాగానే ఐరన్ డోమ్ గుర్తుకు వస్తుంది. ఇజ్రాయిల్ దేశం తనను తాను కాపాడుకోవడానికి ఏర్పరచుకున్న అత్యంత ఆధునికమైన రక్షణ వ్యవస్థ ఇది. ఒకరకంగా ఇది ఉక్కు కవచం లాగా ఆ దేశాన్ని కాపాడుతూ ఉంటుంది. దాడులను ధైర్యంగా అడ్డుకుంటుంది. ఆకాశం నుంచి క్షిపణులను ప్రయోగించినా వీసమెత్తు నష్టం వాటిల్లదు. పాలస్తీనా, హెజ్ బొల్లా, లెబనాన్ వాటి దేశాల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఇజ్రాయిల్ ఐరన్ డోమ్ తో పాటు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకుంది.. అయితే ఇందులో యారో -2, యారో -3 వ్యవస్థలు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుంటాయి. అంతరిక్షంలోనే వాటిని పేల్చేసి.. వాటి శకలాలు కూడా దూరంగా పడేలా చేస్తాయి.ఇక ఈ రక్షణ వ్యవస్థలో డేవిడ్ స్ట్రింగ్ అనేది మిడిల్ డిఫెన్స్ సిస్టం గా పనిచేస్తుంది.. 100 నుంచి 200 కిలోమీటర్ల స్వల్పశ్రేణి బాలిష్టిక్ క్షిపణులను ఇది ఎదుర్కొంటుంది. యుద్ధ విమానాలను, డ్రోన్లను ఇది నేలమట్టం చేస్తుంది. దీనికి చిట్ట చివరిలో ఐరన్ డోమ్ అనే వ్యవస్థ ఉంటుంది. దీనిని ఇజ్రాయిల్ విస్తృతంగా వాడుతుంది. హమాస్, హెజ్ బొల్లా వేలాది రాకెట్లను ప్రయోగించగా.. ఐరన్ డోన్ పడగొట్టింది. ఇజ్రాయిల్ దేశానికి అద్భుతమైన రక్షణ వ్యవస్థగా నిలిచింది..ఐరన్ డోమ్ ను ఇజ్రాయిల్ పరిభాషలో "కిప్పాట్ బర్జెల్" అని పిలుస్తుంటారు. ఇది స్వల్ప శ్రేణి ఆయుధాలను సమర్థవంతంగా అడ్డుకుంటుంది. ఇందులో రాడార్, కంట్రోల్ సెంటర్, మిసైల్ బ్యాటరీ వంటి విభాగాలు ఉ ంటాయి. రాడార్ అనేది దూసుకు వస్తున్న ఆయుధాలను పసిగడుతుంది. అవి నేలను తాకే స్థితిని అంచనా వేస్తుంది. అక్కడ ఒకవేళ ఎటువంటి నిర్మాణాలు లేకపోతే వదిలిపెడుతుంది. ఒకవేళ జనావాసాలు మాత్రం ఉంటే రాకెట్ ప్రయోగిస్తుంది. వెంటనే ధ్వంసం చేస్తుంది. ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఎల్టా, ఎంప్రెస్ట్ సిస్టం, రఫెల్ వంటి సంస్థలు పనిచేశాయి.. దూసుకు వచ్చే రాకెట్లను నేలమట్టం చేయడానికి ఇజ్రాయెల్ తమార్ క్షిపణులను వాడుతుంది. ఇందులో ఎలక్ట్రో ఆస్తిక్ సెన్సార్లు, మల్టిపుల్ స్టీరింగ్ ఫిన్స్ ఉంటాయి. ఇక ప్రతి ఐరన్ డోన్ బ్యాటరీలో నాలుగు లాంచర్లు కచ్చితంగా ఉంటాయి. ఇవి ఒక్కొక్కటి 10 సెకండ్ల వ్యవధిలో పది క్షిపణులను ప్రయోగిస్తాయి. ఇంతటి వ్యవస్థ ఉంది కాబట్టే ఇజ్రాయిల్ దేశం తనను తాను కాపాడుకుంటున్నది. శత్రు దేశాల ఎత్తులను చిత్తులు చేస్తోంది.. అత్యాధునిక ఆయుధ సంపత్తిని పెంచుకొని.. డిఫెన్స్ విభాగంలో అమెరికా, రష్యా దేశాల స్థాయిలో బలమైన శక్తిగా ఎదిగింది.

ఇజ్రాయెల్ పదాతి దళాలు– ఈ ఫోర్సెస్ భూమి మీద జరిగే యుద్ధాలకు వాడే దళాలు. ప్రస్తుతం గాజాలో భూతల యుద్ధం చేస్తోంది ఐడీఎఫ్ లోని ఈ గ్రౌండ్ ఫోర్సెస్. ఇజ్రాయెల్ వైమానిక దళం – ఇజ్రాయెల్ గగనతల రక్షణతో పాటు, ఇతర శత్రు దేశాలపై గగనతల యుద్ధం చేయాడానికి, గ్రౌండ్ ఫోర్సెస్ కు సాయపడటానికి ఐఏఎఫ్ పని చేస్తుంది. ప్రస్తుతం గాజాలోనూ, లెబనాన్ లోను ఐ.ఎ.ఎఫ్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇజ్రాయెల్ నౌకాదళం – ఈ విభాగం ఇజ్రాయెల్ చుట్టూ ఉన్న సముద్రతల భద్రతను, రక్షణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది.
పై మూడు విభాగాలు ఇజ్రాయెల్ రక్షణలో కీలకంగా పని చేస్తాయి. ఈ దళాలు దేశ భద్రత, రక్షణ చర్యల్లో పని చేసే ఫ్రంట్ ఫోర్సెస్ అని చెప్పాలి. ఇక వీరితో పాటు మిలిటరీ ఇంటలిజెన్స్, సైబర్ డిఫెన్స్ యూనిట్స్ వీరి రక్షణ వ్యవస్థలో కీలకంగా పని చేస్తాయి.
దేశ అంతర్గత భద్రత కోసం పని చేసే దళాలు ఇవే...
దేశం వెలుపల యుద్ధాలకు పనిచేసే ఐడీఎఫ్ అందులోని అంతర్గత దళాల పని తీరు తెలుసుకున్నాం. ఇప్పుడు దేశంలో లోపల అంతర్గత భద్రత కోసం మరి కొన్ని దళాలను ఆ దేశం ఏర్పాటు చేసుకుంది. దేశం చుట్టూ శత్రువులే ఉన్నాయి. ఇక పక్కనే పాలస్తీనా తీవ్రవాదులతో నిత్యం అతర్గతంగా సవాళ్లు ఎదురవుతుంటాయి. ఎప్పుడైనా ఎక్కడైనా తీవ్రవాదుల బాంబులకు, ఆత్మాహుతి దాడులను ఎదుర్కోవల్సిన పరిస్థితి ఇజ్రాయెల్ దేశానిది. వీటి నుంచి ఇజ్రాయెల్ పౌరులను కాపాడటానికి వివిధ రకాల భద్రతా సంస్థలు పని చేస్తున్నాయి. ఇవి దేశ ప్రజలను, సరిహద్దులను. ప్రభుత్వ సంస్థల రక్షణే ధ్యేయంగా పని చేస్తాయి.
షిన్ బెట్ ? ఈ సంస్థ ప్రధాన విధి దేశంలో అంతర్గత భద్రతను చూసుకోవడం. దేశ అంతర్గత భద్రతకు సవాల్ విసిరే తీవ్ర వాద చర్యల ఉనికిని పసిగట్టి అడ్డుకుంటుంది. దేశ అంతర్గత భద్రతకు సవాల్ విసిరే సంస్థలు, వ్యక్తుల ను గుర్తించి సమాచారం సేకరించడం, దేశ వ్యాప్తంగా తనదైన శైలిలో గూఢాచార్యం నిర్వహించి రక్షణ చర్యలు తీసుకోవడం ప్రధాన విధులు.
మగావ్ ) – బోర్డర్ పోలీస్: ఇది మన దేశంలో బీఎస్ఎఫ్ ఎలానో అలా ఇజ్రాయెల్ దేశంలో దేశ సరిహద్దుల్లో భద్రత ఏర్పాట్లు చూస్తుంది. దేశ సరిహద్దుల నుండి వచ్చే సవాళ్లను ఎదుర్కొంటుంది. చుట్టూ శత్రు దేశాల సరిహద్దులు ఉండటంతో అక్కడి వారు రాకుండా, తీవ్రవాద కార్యకలాపాలు జరగకుండా దేశ అంతర్గత భద్రతకు ముప్పు ఏర్పడకుండా ఈ ప్రత్యేక దళం పని చేస్తుంది. సరిహద్దుల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ మగావ్ దళం ముఖ్య విధి అని చెప్పాలి.

ఇజ్రాయెల్ పోలీస్ ఫోర్స్
ఇది మన పోలీసుల్లానే దేశ వ్యాప్తంగా ఆ దేశ చట్టాలు అమలు, నేరాల నియంత్రణ, క్రిమినల్స్ ను పట్టుకుని న్యాయస్థానాల ముందు నిలబెట్టి శిక్షలు పడేలా చేయడం వీరి ప్రధాన విధి. ప్రజల రక్షణ అనేది ఇజ్రాయెల్ పోలీసుల ప్రధాన విధి.
సరిహద్దు భద్రత దళాలు
ఈ దళాలు ముఖ్యంగా వివాదస్పద సరిహద్దు ప్రాంతంలో గస్తీ కాస్తుంటాయి. మనకు పాకిస్థాన్, బంగ్లా సరిహద్దుల్లో ఎలా ఉద్రిక్త పరిస్థితులు ఉంటాయో.. అలాగే సిరియా, లెబనాన్, పాలస్తీనా సరిహద్దుల్లో ఇవి పని చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. అత్యంత సున్నితమైన ప్రాంతాలు, ఉద్రిక్త పరిస్థిలు ఉండే గాజాస్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ ఏరియాల్లో ఈ దళాలు కీలక పాత్ర పోషిస్తాయి.
ఇక ఆ దేశంలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అత్యంత శక్తవంతమైన ప్రత్యేక కార్యాచరణ దళం. మొస్సాద్.
మొస్సాద్ – ఇజ్రాయెల్ దళాల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మొస్సాద్ కోసమే. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన గూడాఛార దళం మొస్సాద్. మనకు రా అంటె రిసెర్ట్ అండ్ అనాలిసిస్ వింగ్ (ఖీంచి) ఎలానో.. మొస్సాద్ ఇజ్రాయెల్ గూఢాచార సంస్థ. దేశంలోపల, వెలుపల ఎన్నో ఆపరేషన్లు నిర్వహించి సక్సెస్ ఫుల్ గూఢాచార సంస్థగా ప్రపంచంలో గుర్తింపు పొందింది. మొస్సాద్ ప్రధాన విధి విదేశాల్లో గూఢచార్యం నిర్వహించడం. ఇజ్రాయెల్ కు ముప్పుగా పరిమణించే దేశాలను, వ్యక్తులను, సంస్థలను, తీవ్రవాద సంస్థలను, ఆర్థిక సంస్థలను, సాంకేతిక సంస్థలను టార్గెట్ చేస్తూ పని చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో మొస్సాద్ ఏజెంట్లు పని చేస్తారు. దేశ భద్రతే వీరి ప్రధాన విధిగా చెప్పాలి.ఇలా అంతర్గత భద్రత విషయంలో ఇజ్రాయెల్ ఎంత మాత్రం రాజీ పడని దేశంగా పేరు పొందింది. తమ దేశానికి, దేశ వాసులకు ఏదైనా ముప్పు వాటిల్లుతుందని సమాచారం వస్తే ఖండాలు దాటైనా వారి భద్రతా దళాలు స్పెషల్ ఆపరేషన్స్ నిర్వహించి ఆ ముప్పును కలిగించే సంస్థలను న్యూట్రలైజ్ చేస్తాయి. వ్యక్తులైతే మట్టుపెడతాయి. అందుకే ఇజ్రాయెల్ దళాలంటే ప్రపంచంలోని రక్షణ దళాల్లో ప్రత్యేకమైన దళాలుగా గుర్తింపు పొందాయనడంలో సందేహం లేదు. అసాధ్యమైన, సాహసోపేతమైన ఆపరేషన్లు నిర్వహించిన ఘనత వీరి సొంతం. హాలివుడ్ సినిమాలను తలపించే మిలటరీ ఆపరేషన్లు చేసిన చరిత్ర ఇజ్రాయెల్ దళాలది.

# 6 లక్షల ఫోన్ నెంబర్స్, 800 యాప్స్ బ్లాక్

న్యూఢిల్లీ: ఈజీ మనీ కోసం అలవాటు పడిన స్కామర్లు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నిలువునా దోచేస్తున్నారు. అందుకే, ప్రభుత్వం సైబర్ నేరాల పై ఉక్కు పాదం మోపింది. ఇప్పటికే, వచ్చిన కంప్లైంట్ మరియు సమాచారాన్ని ఆధారంగా చేసుకొని 6 లక్షలకు పైగా మొబైల్ ఫోన్ లను డీ యాక్టివేట్ చేయడమే కాకుండా 800 పైగా ఫేక్ యాప్స్ బ్లాక్ కూడా చేసింది. వచ్చిన ఫోన్ నెంబర్ నుంచి రాకుండా.. కొత్త కొత్త నెంబర్ల నంచి కాల్ చేస్తూంటారు. ఫెడెక్స్ కొరియల్ అంటారు.. డిజిటల్ అరెస్ట్ అంటారు.. ఏదేదో చెప్పి భయపెట్టి డబ్బులు వసూలు చేస్తూంటారు. ఇక మామూలు మోసగాళ్లకు లెక్కే ఉండదు. ఇలాంటి వారి బారి నుంచి ప్రజల్ని కాపాడటానికి కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎనిమిది వందల ఫ్రాడ్ యాప్స్ తో పాటు.. అరు లక్షల ఫోన్ నెంబర్స్ ను బ్లాక్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇవన్నీ ఫ్రాడ్ చేస్తున్నాయని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నిర్ధారించింది. అలాగే.. అరవై ఐదు వేల వెబ్ సైట్లను కూడా నిషేధించారు సైబర్ నేరాళ్లు తాము ఎవరో గుర్తు పట్టకుండా మోసాలు చేస్తున్నారు.ఇందు కోసం యాప్స్, అడ్రస్ లేని వెబ్ సైట్స్ ను పెట్టుకుని స్కాములకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ప్రజలు వీటి బారిన ఎక్కువగా పడుతున్నారు. ట్రేడ్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ స్కామ్ చివరికి డేటింగ్ పేరుతో కూడా ఫోన్లు చేసి స్కామ్ చేస్తున్నారు. ఇలాంటివేల సంఖ్యలో నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా ఇలాంటి సైబర్ మోసగాళ్ల బారిన పడిన కేసులు పదిహేడు వేలకుపైగా నమోదయ్యాయి. ఇంకా అనేక మంది పోలీస్ స్టేషన్ వరకూ వెళ్లకుండా పరువు పోతుందని సైలెంట్ గా ఉన్నారు. సైబర్ నేరాలను పూర్తిగా అరికట్టే దిశగా చర్యలు చేపట్టిన మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ సైబర్ నేరాల కోసం తీసుకు వచ్చిన ది ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సి) ను రంగంలోకి దించింది. యాక్షన్ లోకి దిగిన ఐ4సి వింగ్ 6,00,000 లక్షలకు పైగా మొబైల్ ఫోన్ లు మరియు సైబర్ స్కామ్ లకు సహకరిస్తున్నట్లు కనుగొన్న 65,000 లకు పైగా యూఆర్ఎల్ లను కూడా బ్లాక్ చేసింది. ఇది కాకుండా సైబర్ నేరాలకు ఆయువు పట్టుగా ఉన్న 800 పైగా యాప్స్ ను కూడా బ్లాక్ చేసినట్లు, ఒక వార్తా పంస్థ రిపోర్ట్ చేసింది. ఐ4సి వింగ్ ప్రయత్నంతో దేశంలో విచ్చలవిడిగా పెట్రేగి పోతున్న సైబర్ నేరగాళ్ల రెక్కలు విరిచేలా ప్రభుత్వం చేయగలిగింది. సైబర్ నేరగాళ్ల పై చేసిన పోరాటంలో ది నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఔఅఖీఖ) కూడా ప్రధాన పాత్ర పోషించింది. 2023 నుంచి ఈ పోర్టల్ పై 1,00,00 కు పైగా ఇన్వెస్ట్మెంట్ స్కామ్ కంప్లైంట్ లను అందుకుంది. వీటిలో 20 వేలకు పైగా ట్రేడింగ్ స్కామ్, 62 వేలకు పైగా ఇన్వెస్ట్మెంట్ స్కామ్ కేసులు నమోదు అయ్యాయిసైబర్ నేరగాళ్లను అణచి వేయడానికి కేంద్ర ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖ 2018లోనే ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసింది. సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ డివిజన్ ను ఏర్పాటు చేసి ..సైబర్ క్రైమ్ ను నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకుంది. క్రిటికల్ కేసుల్లో కంట్రోల్ రూమ్లను కూడా ఏర్పాటు చేసి నందితుల్ని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో సాంకేతికంగా అత్యాధునిక శిక్షణ పొందిన వారు ఉంటారు. సైబర్ క్రైమ్స్ ను సహించేది లేదని కేంద్రం ఈ చర్యల ద్వారా స్పష్టం చేస్తున్నట్లు అయింది. నిజానికి ఈ కొత్త ఫోన్ నెంబర్లు, వెబ్ సైట్ల కన్నా.. ముఖ్యంగా డేటా చోరీ అనేది అత్యంత కీలకమైన సమస్యగా మారింది. మన ఫోన్ నెంబర్లు ఆ స్కామర్లు ఎలా తెలుస్తున్నాయి.. మన ఫోన్ నెంబర్లు, ఆధార్ కార్డుల వివరాలు, బ్యాంక్ అకౌంట్లలో ఉన్న నగదు వివరాలు కూడా తెలుసుకుని ఫోన్లు చేస్తున్నారు. మన పార్శిల్ ఏదైనా రావాల్సి ఉంటే.. వెంటనే తెలుసుకుని ఆ పార్శల్ లో డ్రగ్స్ ఉన్నాయని ఆరోపణలు చేస్తూ..భయపెడుతున్నారు. ఈ డేటా చోరీని కూడా కేంద్రం నియంత్రిస్తే.. చాలా వరకూ సైబర్ క్రైమ్స్ ఆగిపోయే అవకాశం ఉంది.

# కోవర్టు అధికారులు గుర్రుగా రేవంత్ సర్కార్

హైదరాబాద్: సాధారణంగా ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి అంతర్గతంగా జరిగే విషయాలు రహస్యంగా ఉంటాయి. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత.. అంతర్గత విషయాలు బహిర్గతమవుతున్నాయి. కేబినెట్ నిర్ణయాలు వెంటనే తెలిసిపోతున్నాయి. పథకాల సంబంధించిన సమీక్షల్లో తీసుకున్న నిర్ణయాలు బయటకు చేరిపోతున్నాయి.. ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించడం పూర్తికావడమే ఆలస్యం.. ఆ సమాచారం మొత్తం గులాబీ నేతలకు తెలిసిపోతుంది. దీంతో గులాబీ నాయకులు వెంటనే తమ వాయిస్ వినిపిస్తున్నారు.. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రభుత్వం తీరిగ్గా ఇన్ని రోజులకు "గులాబీ" బ్యూరోక్రాట్లపై నజర్ పెట్టిందని తెలుస్తోంది. కొంతమందికి వార్నింగ్ కూడా ఇచ్చినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ అధికారులు తమ తీరు మార్చుకోవడం లేదని.. ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొంతమంది మంత్రులు వివిధ అంశాలపై కీలక అధికారులతో చర్చించారు. అయితే ఆ విషయం కూడా భారత రాష్ట్ర సంత నేతలకు తెలిసింది.. దీంతో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మంత్రులు నిర్వహించిన సమావేశం వివరాలను కూడా వారు వెల్లడించారు. దీంతో ఆ మంత్రులకు ఒక్కసారిగా షాక్ తగిలింది. ఫలితంగా వారు ఆ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎన్నిసార్లు సదరు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. అయితే కీలకమైన సమాచారాన్ని బ్యూరోక్రాట్లు ఎందుకు గులాబీ నేతలకు చేరవేరుస్తున్నారు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ గులాబీ నాయకులతో ఎందుకు అంత సన్నిహితంగా ఉంటున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పది నెలలు పూర్తయినప్పటికీ.. ఎందుకు బ్యూరోక్రాట్లు సర్కార్ కు దగ్గర కాలేకపోతున్నారు? రేవంత్ రెడ్డి కూడా అధికారుల మనసులు ఎందుకు గెలవలేక పోతున్నారు? ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గులాబీ నేతలతో అధికారులు సన్నిహితంగా ఉండడానికి కారణం ఏంటి? ఇప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. అయితే ఇటీవల ఏసీబీ దాడులు పెరిగిపోవడం.. కొందరు అధికారులను ప్రభుత్వం లూప్ లైన్లోకి పంపించడం.. కోరుకున్న చోటుకు బదిలీలు చేయకపోవడం.. వంటి కారణాలవల్ల బ్యూరోక్రాట్లు ప్రభుత్వానికి దూరంగా ఉంటున్నట్టు తెలియవస్తోంది. మరి ఈ సమస్యకు రేవంత్ రెడ్డి ఎలాంటి పరిష్కారం చూపుతారో వేచి చూడాల్సి ఉంది. " ప్రభుత్వ అంతర్గత సమాచారం ఎప్పటికప్పుడు భారత రాష్ట్ర సమితికి చేరిపోతోంది. దీనివల్ల ప్రభుత్వానికి సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అయితే ఈ సమస్యను రేవంత్ ఇప్పటికే పరిష్కరించారని.. మిగిలిన వారిని కూడా సెట్ రైట్ చేస్తే ఇబ్బంది ఉండదని" కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. కేటీఆర్ డిమాండ్స్.... సాయంత్రానికి సర్కార్ జీవోలు కొంత కాలంగా బీఆర్ఎస్ ముఖ్యనేతలు ప్రెస్మీట్లలో చేసిన డిమాండ్లు.. సాయంత్రానికి సర్కారు ఉత్తర్వులుగా వెలువడడం కనిపిస్తున్నది. దీనిని బట్టి చూస్తుంటే ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ శాఖల్లో ఇంకా గులాబీ కోవర్టులు ఉన్నారన్న అనుమానాలు కలుగుతు న్నాయి. ఏకంగా ముఖ్యమంత్రి నిర్వహించబోయే సమీక్షలు, అందులోని అంశాలు ముందుగానే ప్రతిపక్ష బీఆర్ఎస్ ముఖ్యనేతలకు తెలిసిపోతున్నాయన్న సందేహాలు కలుగుతున్నాయి.తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రెస్మీట్ పెట్టారు. నిరుపేదలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వారి ఇండ్లను హైడ్రా కూల్చుతున్నదని, పెద్దల ఇండ్లకు మాత్రం నోటీసులు ఇచ్చి అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపిం చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కట్టిన 40వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు ఖాళీగా ఉన్నాయని, వాటిని హైడ్రా బాధితు లకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎలాంటి దిక్కు లేని నిరుపేదలే నాలాల పైన నిర్మాణాలు కట్టుకుంటారని, అలాంటి వారిని గుర్తించి ప్రత్యామ్నా యం చూపిన తర్వాతనే వారి నిర్మాణాలు తొలగించాలని కోరారు జూబ్లీహిల్స్లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మూసీ రివర్ ఫ్రంట్, మెట్రో రైలు మార్గం విస్తరణ ప్రధాన అంశాలుగా ఉన్నాయి.మూసీ పరీవాహక ప్రాంత బఫర్ జోన్లో ఉన్న వారి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. వారికి ప్రత్యామ్నాయం చూపి నది పరీవాహకంలో నిర్మాణాలను తొలగించాలని సూచించారు. ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల ఆక్రమణ వివరాలు తెలుసుకుని నివేదిక ఇవ్వాలని, వాటి పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం ముగిశాక సాయం త్రం మూసీ పరీవాహక నిర్వాసితులకు 16వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉ దయం కేటీఆర్ విలేకరుల సమావేశం పెట్టడం, హైడ్రా బాధితుల సమస్యలను ప్రస్తావించడం, బీఆర్ఎస్ నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను బాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేయడం, ఇదే క్రమంలో ప్రభుత్వం సాయంత్రమే మూసీ పరీవాహక నిర్వాసితులకు 16వేల డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ కావడం చూస్తుంటే పలు అనుమానాలు కలుగుతు న్నాయి.వివిధ శాఖల్లోని ఉన్నత అధికారులు ప్రభుత్వం నిర్వహించే సమీక్షలపై ముందే బీఆర్ఎస్ ముఖ్యనేతలకు ఉప్పందిస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి ఏ అంశాలపై సమీక్ష నిర్వహించబోతున్నారు? ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారు? అనే విషయాలు ముందుగానే ప్రతిపక్ష పార్టీ పెద్దలకు చేరుతున్నట్టు సందేహాలు వస్తున్నాయి. నిర్వహించే సమీక్ష వివరాలు సైతం బీఆర్ఎస్ ముఖ్య నేతలకు తెలియడం వల్లే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షలో తీసుకోబోయే నిర్ణయాలకు తగినట్టుగా మాట్లాడారనే సందేహాలు కలుగుతున్నయి. ఇప్పటికీ గత ప్రభుత్వంతో కలిసి పని చేసిన అధికారు లు, బీఆర్ఎస్ నాయకులతో సత్సంబంధాలు మెయింటేన్ చేస్తున్నారని, ప్రభుత్వం పెద్దల హెచ్చరిలకు బేఖాతరు చేస్తూ ఇంటర్నల్ విషయాలను లీక్ చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.అదీగాక గత ప్రభుత్వ పెద్దల నిర్ణయాలు, సమీక్షల తీరు, పాలకుల ఆలోచనలు ఉన్నతంగా ఉండేవని, వారిని ఆదర్శంగా తీసుకున్న అధికార పెద్దలు కొందరు ఇప్పటికీ వారికి బంట్లుగా పనిచేస్తున్నారన్న వాదనలు ఉన్నాయి.

## నాసిరకం వెల్లుల్లి పేస్టు స్వాధీనం

### నలుగురు అరెస్టు

వికారాబాద్: చౌడపూర్ మండల కేంద్రంలో కుళ్లిన పదార్థాలతో కల్తీ అల్లం మరియు వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా ను జిల్లా టాస్క్ ఫోర్స్, పరిగి పోలీస్ అధికారులు పట్టుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు చౌడాపూర్ మండల కేంద్రంలోని శశిధర్ కిరాణా దుకాణంలో కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్నారు అని, తెల్సుకొని కిరాణం దుకాణం లో చెక్ చేసారు. నకిలీ, కల్తీ అల్లం వెల్లుల్లి డబ్బాలు దొరికాయి. షాప్ యజమానిని విచారించగ అతను మహబూబ్ నగర్ లోని బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ద్వారా కొనుగోలు చేసానని చెప్పాడు. బాలకృష్ణ, వెంకటేశ్వర్లు లను అదుపులోకి తీసుకుని విచారించారు. కీసర మండలం లోని దామోదర్ రెడ్డి దగ్గర తీసుకున్నా మని వెల్లడించారు. వెంటనే దామోదర్ రెడ్డిని తీసుకోని విచారించి కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నా ముకుంద జింజర్ , గార్లిక్ పేస్ట్ ఇండస్ట్రీ పైన రైడ్ చేయగా సుమారు 200 కిలోల కుళ్ళిపోయిన నాసిరకం అల్లం,వెల్లుల్లి పేస్ట్, తయారీకి ఉపయోగించే సిట్రిక్ యాసిడ్, ఏసిటిక్ యాసిడ్ మరియు టెస్టింగ్ సాల్ట్ లను స్వాధీనం చేసుకున్నారు. కుళ్ళిపోయినా, వివిధ కెమికల్స్ వేసి తయారు చేసిన మొత్తం 938 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 200 కేజీల కుళ్ళిపోయిన ఎల్లిపాయలు మొత్తం 1138 కేజిలు టాస్క్ ఫోర్స్ టీం అధికారులు స్వాధీనం చేసుకొని కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితులు శశిధర్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, దామోదర్ రెడ్డి లను రిమాండ్ కు తరలించారు. .

## మందుబాబు హల్ చల్

హైదరాబాద్: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మందు బాబు హల్చల్ చేశాడు. చంపాపేట ప్రధాన రహదారిపై మీర్ చౌక్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ .ఎస్ఐ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఆసమయంలో అక్కడికి ఆటో ను ఆపేందుకు పోలీసులు యత్నించారు. అతడి ఆపకుండా అడ్డంగా ఉన్న పోలీసుల పైకి తీసుకువెళ్ళే విధంగా ముందుకు సాగాడు. ఆటోను అపి పరీక్షించ మద్యం సేవించినట్లు నిర్ధారణ ఆయి నీది. పోలీసులతో వాగ్వాదానికి దిగాడు.చివరకు పోలీసులు ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేశారు

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్నాం

### –ప్రిన్సిపాల్ కు వినతిపత్రం సమర్పించిన పార్ట్ టైం ఉపాధ్యాయులు



మంథని: గత రెండు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నామని మంథని పట్టణానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పార్ట్ టైం ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి తమకు న్యాయం చేయవలసిందిగా వారు వేడుకున్నారు. రాష్ట్ర మొత్తం గత కొన్ని పాఠశాలలో మూడు నెలలు, మరి కొన్ని పాఠశాలలో రెండు నెలలుగా పార్ట్ టైం ఉపాధ్యాయులకు జీతాలు లేక వారి కుటుంబాలు అగమ్య గోచరంగా ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా పార్ట్ టైం టీచర్లకు జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు వినతిపత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం ఉపాధ్యాయులు పున్నం, అరవింద్, రమేష్, శ్రావణ్ కుమార్, రాజేష్, రమేష్, రాజమౌళి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, అనిత, లింగయ్య, ఆనంద్, రవీందర్, కార్తీక్, సడవలి, తదితరులు పాల్గొన్నారు

## బీఎస్ఎన్ఎల్ ను అడ్డుకోనేందుకు దిగివచ్చిన ఎయిర్టెల్, జియో..

న్యూ డిల్లీ;భారత టెలికం దిగ్గజం రిలయన్స్ జియోతో పాటు ఇతర ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన భారతీ ఎయిర్టెల్, వీ (వొడాఐడియా) జులై నెలలో రీఛార్జ్ రేట్లను గణనీయంగా పెంచాయి. ప్రీపెయిడ్, పోస్ట్పెయిడ్ రీఛార్జులు రెండింటినీ దాదాపు 15 శాతం వరకు పెంచాయి. టారిఫ్ రేట్లను గణనీయంగా పెంచడంతో చాలా మంది వినియోగదారులు ప్రభుత్వరంగ టెలికం ఆపరేటర్ అయిన బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గుచూపారు. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకున్న జియో తన కస్టమర్లను నిలుపుదల చేసుకునేందుకు సరికొత్త సరసమైన రీఛార్జ్ ప్లాన్లను ప్రవేశపెడు తోంది. ఈ క్రమంలో రోజుకు సగటున రూ.10కి సమాన ఖర్చుతో 98 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా, అపరిమిత కాలింగ్ వంటి సౌకర్యాలతో అదిరిపోయే ఆఫర్ను ప్రకటించింది. ఈ ప్లాన్కు సంబంధించిన పూర్తి వివరాలను మీరూ తెలుసుకోండి.
రూ.999 రీఛార్జ్ ప్లాన్ వివరాలు ఇవే..
ఈ రీఛార్జ్ ప్లాన్ వ్యాలిడిటీ 98 రోజులుగా ఉంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్లతోపాటు అపరిమిత కాలింగ్ చేసుకోవచ్చు. 2 జీబీ రోజువారీ డేటా కూడా లభిస్తుంది. అంతేకాదు 5జీ ఇంటర్నెట్ యాక్సెస్ ఉన్న ప్రాంతాల్లోనివారు అపరిమిత 5జీ డేటాను వాడుకోవచ్చు. జియోటీవీ, జియోక్లౌడ్, జియో సినిమా వంటి కాంప్లిమెంటరీ సబ్స్క్రిప్షన్లను కూడా వినియోగదారులు పొందవచ్చు. ఎయిర్టెల్ నుంచి కూడా కొత్త ప్లాన్లు..
భారతీ ఎయిర్టెల్ కూడా ఇటీవల కొన్ని కొత్త రీఛార్జ్ ప్లాన్లను ప్రకటించింది. రూ.161, రూ.181, రూ.361 ప్లాన్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇవన్నీ అదనపు డేటా ప్యాక్లు. 30 రోజుల వ్యాలిడిటీతో వీటిని కంపెనీ ఆవిష్కరించింది. గతంలో ఈ ఆఫర్ల వ్యాలిడిటీ పరిమితంగా ఉండేది. ఇప్పుడు వాటిని సవరించి కొత్త ప్లాన్లను కంపెనీ విడుదల చేసింది.
రూ161 ప్లాన్లో రోజువారీ డేటా వినియోగంపై ఎలాంటి పరిమితి ఉ ండదు. 12 జీబీ డేటా లభిస్తుంది. 30 రోజుల వ్యవధిలో వాడుకోవాల్సి ఉంటుంది. అంటే ఒక్క జీబీ విలువ దాదాపు రూ.13కు సమానం. ఇక రూ.181 ప్లాన్ రోజువారీ డేటా వినియోగంపై పరిమితి లేదు. 30 రోజుల వ్యాలిడిటీ ఉండే ఈ ప్లాన్లో మొత్తం15ఉః డేటా లభిస్తుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**